
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 16 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 349/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు..!!

**పిటిషన్ కొట్టివేత**

**మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణ కొట్టివేసింది.**

**హైదరాబాద్:** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా–ఈ కారు రేసుకు

2

నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..

## జాతికి అంకితం చేసిన మోదీ

**అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు.**


**ముంబయి:** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై..



# సుప్రీంకోర్టులో చంద్రబాబుకు... భారీ ఊరట..!!

- స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది
- ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు
- గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది
- మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..?
- బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది
- సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ఆగ్రహం వ్యక్తం

**ఢిల్లీ:** సుప్రీంకోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచించింది. 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాల గంగాధర్ తిలక్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..?




మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..? అని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది. సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విలేకరిని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది.

# చిరంజీవికి ఎంతో... ప్రాధాన్యత..!

**బీజేపీ పెద్దల మదిలో ఏముంది..?**

ఎంత ఎత్తుకు వెళ్లినా.. మనం ఎదిగొచ్చిన మూలాల్ని మర్చిపోకూడదు.. కష్టకాలంలో మనల్ని ఆదుకుని.. గట్టుకు లాగిన చేతుల్ని వదిలిపెట్టొద్దు. ఆప్తా క్యాపిటలిస్ట్ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో ఇటీవల చిరంజీవి చెప్పిన ఇన్‌స్పిరేషనల్ లైన్స్ ఇవి. అందుకే.. ప్రజారాజ్యం మూసివేత సమయంలో అభయం ఇచ్చిన హస్తం పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు మెగాస్టార్. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకోలేదు. కానీ.. మరోవైపు నుంచి పిలుపొస్తే.. నువ్వే మాకు ఆపద్బాంధవుడివి అని కాళ్లావేళ్లా పడితే.. ఆ గోల్డెన్ ఛాన్స్‌ని చిరంజీవి వదులుకుంటారా..? అదేపనిగా తనవైపు కన్నుగీటుతున్న కమలం పార్టీపై చిరంజీవి ఆలోచనేంటి?

..2వ పేజీలో





# ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు.. చూస్తున్నాయి..!

## రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తాం

### పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చ

- మనం తినే ఆహారం ఎలాంటిదో, ఎక్కడి నుంచి వచ్చిందో తనిఖీ చేసుకునే అవకాశం
- ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగింది..
- ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయి..సాగు విధానంలో పెను మార్పులు వస్తున్నాయి
- చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోంది..సూక్ష్మ నీటిపారుదల విధానాన్ని మరింత ప్రోత్సహిస్తాం
- చీడపీడల నుంచి రక్షించుకునే పద్ధతులు మారాయి..మామిడిపంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయి
- డ్రోన్ల ద్వారా చీడపీడలు గుర్తించే సాంకేతికత వచ్చింది..పశువులకు ఎక్కడికక్కడ షెడ్లు నిర్మిస్తాం..
- గడ్డి పెంచే క్షేత్రాల సంఖ్య పెంచుతాం. పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటాం..
- ప్రకృతి సాగు ద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుంది..
- తిరుపతి జిల్లాకు చెందినవారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం
- విద్యార్థులు నిత్యం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలి
- ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ నాలెడ్జ్ పెంచుకునేందుకు చూడాలి : సీఎం చంద్రబాబు

**నారావారిపల్లె:** రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నారావారిపల్లెలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కందులవారిపల్లె, ఎ.రంగంపేట, చిన్నరామాపురం గ్రామాల అభివృద్ధిపై కార్యకర్తలతో సీఎం సమావేశమయ్యారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. "ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యంవైపు చూస్తున్నాయి. మనం తినే ఆహారం ఎలాంటిదో, ఎక్కడి నుంచి వచ్చిందో తనిఖీ చేసుకునే అవకాశం వచ్చింది. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగింది.. ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయి. సాగు విధానంలో పెను మార్పులు వస్తున్నాయి. చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోంది. సూక్ష్మ నీటిపారుదల విధానాన్ని మరింత ప్రోత్సహిస్తాం. చీడపీడల నుంచి రక్షించుకునే పద్ధతులు మారాయి. మామిడిపంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయి. డ్రోన్ల ద్వారా చీడపీడలు గుర్తించే సాంకేతికత వచ్చింది. పశువులకు ఎక్కడికక్కడ షెడ్లు నిర్మిస్తాం. గడ్డి పెంచే క్షేత్రాల సంఖ్య పెంచుతాం. పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటాం. ప్రకృతి సాగు ద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుంది. తిరుపతి జిల్లా మొత్తం పారిశ్రామికీకరణ చేస్తాం. తిరుపతి జిల్లాకు చెందినవారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం. భవిష్యత్తులో సెల్‌ఫోన్ మీకు ఆయుధంలా పనిచేస్తుంది. సంక్షేమ పథకాల పంపిణీలో మోసాలు జరగకుండా సాంకేతికత వినియోగిస్తాం. విద్యార్థులు నిత్యం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలి. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ నాలెడ్జ్ పెంచుకునేందుకు చూడాలి" అని చంద్రబాబు తెలిపారు.



సూర్య



# సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు..

(మొదటిపేజి తరువాయి) సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం విచారణ జరిపింది. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.



### దిల్లీ ఎన్నికల వేళ.. కేజ్రీవాల్‌పై ఈడీ విచారణకు

# గ్రీన్ సిగ్నల్

**మద్యం కుంభకోణం కేసులో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి కేంద్ర హోంశాఖ అనుమతినిచ్చింది.**

**దిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. నగదు అక్రమ చలామణితో



ముడిపడిన మద్యం కుంభకోణం కేసులో ఆయన ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కేంద్రం అనుమతులిచ్చింది. ప్రజాప్రతినిధుల్ని విచారించాలంటే ఈడీ ముందస్తు అనుమతి పొందాలని సుప్రీంకోర్టు గత నవంబర్‌లో ఆదేశించింది. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ విచారణకు అనుమతి కోరుతూ గత నెల లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు ఈడీ లేఖ రాసింది. దీనికి ఆయన ఆమోదం తెలిపారు. ఈవిషయాన్ని దర్యాప్తు సంస్థ కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లింది. అనంతరం కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో త్వరలోనే మాజీ సీఎంను దర్యాప్తు అధికారులు విచారించే అవకాశాలు కన్పిస్తున్నాయి. దిల్లీలో మరికొన్ని రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. నూతన మద్యం విధానంలో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2024 మార్చి 21న అప్పటి దిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం సీబీఐ కూడా కేసు నమోదు చేసి గతేడాది జూన్‌లో కస్టడీలోకి తీసుకుంది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. గత సెప్టెంబరులో బెయిల్ మంజూరైంది. జైలు నుంచి బయటకు వచ్చిన కొన్ని రోజులకు కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. 70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీకి ఫిబ్రవరి 5న ఒకేవిడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

## పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం..

### కాలి బూడిదైన పత్తి బస్తాలు

ఖమ్మం పత్తి మార్కెట్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది.. షార్ట్ సర్క్యూట్ తో ఇద్దరు వ్యాపారులకు చెందిన సుమారు 1200 బస్తాల పత్తి దగ్ధం అయ్యింది. రూ. 70 లక్షలు నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. అధికార యంత్రాంగాన్ని సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు.పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో మాట్లాడటంతో ఇతర అధికార యంత్రాంగాన్ని సైతం అప్రమత్తం చేశారు. మార్కెటింగ్, ఫైర్, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్ళిన పూర్తి వివరాలు సేకరించారు..ఫైర్ ఇంజన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తెచ్చారు. సెలవు రోజుల్లో ఈ సంఘటన జరగటంపై వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికార యంత్రాంగాన్ని మంత్రి తుమ్మల ఆదేశించారు.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి టెక్ దిగ్గజాలు


**ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో పాటు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్, మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.**

అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## పండగ పూట అంతులేని విషాదం..

### ఒకేసారి అన్నదమ్ములిద్దరికీ గుండెపోటు!

**చీరాల :** సంక్రాంతి పండుగరోజు ఆ కుటుంబంలో అంతులేని విషాదం చోటు చేసుకుంది. గంటల వ్యవధిలో గుండెపోటుతో ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందారు. తొలుత



గుండెపోటుకు గురైన అన్నను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో అతను మృతి చెందాడు. ఆసుపత్రిలో మృతి చెందిన అన్న వివరాలు అందిస్తూ తమ్ముడు కూడా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గంట వ్యవధిలో అన్నద మ్ములిద్దరూ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆ విషాద ఘటన బాపట్ల జిల్లా చీరాల గొల్లపాలెంలో తీవ్ర విషాదం నెలకొంది. చీరాల మున్సిపల్ పరిలోని గొల్లపాలెం చెందిన 40 ఏళ్ళ గొల్లప్రోలు గంగాధర్‌కు గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు, స్నేహితులు చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే గంగాదర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రిలో విగతజీవిగా పడిఉన్న అన్న గంగాధర్‌ను చూచి గొల్లప్రోలు గోపి (33) కన్నీరుమున్నీరయ్యాడు. అన్న గంగాధర్ వివరాలను ఆసుపత్రిలో సిబ్బందికి వివరిస్తున్న క్రమంలో తమ్ముడు గోపి కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అన్న మృతిని తట్టుకోలేని తమ్ముడు గోపి ఆసుపత్రిలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వైద్యులు వెంటనే వైద్య చికిత్స అందించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కేవలం గంట వ్యవధిలో అన్నదమ్ములు ఇద్దరూ మృతి చెందడంతో గొల్లపాలెంలో విషాధచాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అన్నదమ్ములు ఒకేసారి కేవలం గంట వ్యవధిలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు తరలివస్తున్నారు.

### నౌకాదళంలోకి ఐఎన్‌ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..

# జాతికి అంకితం చేసిన మోదీ

(మొదటిపేజి తరువాయి) యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది" అని వివరించారు. "సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. **ఐఎన్ఎస్ సూరత్..** పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం. **ఐఎన్ఎస్ నీలగిరి..** పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. **ఐఎన్ఎస్ వాఘ్‌షీర్..** పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.



## సమాచారానికే కాదు..

### చాట్‌జీపీటీని ఇలానూ వాడొచ్చు

**సమాచారానికే కాదు.. చాట్‌జీపీటీని ఉత్తమంగా ఉపయోగించుకుంటే మెరుగైన ఫలితాలు పొందొచ్చంటున్నారు నిపుణులు.**

చాట్‌జీపీటీ.... చాట్‌జీపీటీ.. ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు ఇదే. కృత్రిమ మేధ సాంకేతికతో ఓపెన్ ఏఐ తీసుకొచ్చిన ఈ చాట్‌బాట్‌పై ఆధారపడటం పెరిగింది. సందేహాలు, సమాచారం కోసం దీన్ని ఎక్కువగా వాడుతుంటారు. చిక్కు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాదు.. సుదీర్ఘ వ్యాసాల సారాంశాన్ని నాలుగు ముక్కల్లో ఈ చాట్‌జీపీటీ చెప్పగలదు. అంతటి సామర్థ్యం కలిగిన చాట్‌జీపీటీని సరిగా వాడుకోవాలే గానీ మీ జీవితాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చంటున్నారు టెక్ నిపుణులు.

**నైపుణ్యం పెంచుకొనేందుకు...** ఏ ప్రశ్న అడిగినా చిటికెలో సమాధానం అందించగలదు చాట్‌జీపీటీ. ఈ చాట్‌బాట్ సాయంతో మీ ప్రశ్నలకు వివరంగా సమాధానాలు రాబట్టొచ్చు. మీ ఆలోచనలు దాని ముందుంచి 'వినూత్నంగా రాసేందుకు సాయపడు' అనేలా ప్రాంప్ట్ ఇవ్వగలిగితే చాలు.. చకచక ఇట్టే స్క్రీన్‌పై మీకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తుంది. కొత్త భాషలు నేర్చుకోవాలన్నా, కోడింగ్ సమయంలో ఏదైనా సమస్య ఎదురైనా మీకొక సహాయకుడిగా పనిచేస్తుంది.

**మార్నింగ్ మోటివేషన్...** ఉదయం లేవగానే ఓ మంచి మోటివేషన్ అందించే కోట్ వినాలనిపిస్తే వెంటనే చాట్‌జీపీటీని అడిగేయండి. మీ కోసం స్వయంగా ఓ ప్రేరణ కలిగించే వాక్యాన్ని చెబుతుంది. ఆదర్శవంతమైన కథలు, వ్యక్తుల జీవితాల గురించి చెబుతుంది. ఎప్పుడూ పాజిటివ్‌గా, లక్ష్యంపై మనసు కేంద్రీకరించేలా మిమ్మల్ని ప్రేరేపిస్తుంది. లక్ష్యం వైపు పయనించే వారు చాట్‌జీపీటీని ఇలా తెలివిగా వాడుకోవచ్చు.

**సంక్లిష్టమైన వాటికీ..** మనమేదైనా అంశం గురించి చదువుతున్నప్పుడు అది అర్థం కాకపోతే.. చాట్‌జీపీటీని అడగొచ్చు. అందుకు తగిన ప్రాంప్ట్ ఇస్తే ఆ అంశం గురించి పూర్తిగా వివరిస్తుంది. ఒకవేళ అప్పటికీ అర్థం కాకపోతే ఉదాహరణలతో మీ సందేహాలు తీరుస్తుంది. ఏదైనా పరిశోధనకు సంబంధించిన అంశమైనా, క్లిష్టమైన టాపిక్ అయినా అర్థమయ్యేలా సమాధానం చెబుతుంది. కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకునే వారు చాట్‌జీపీటీని ఇలా ఉపయోగించుకోవచ్చు.

**ఆలోచనల్లోనూ తోడుగా..** ఏదైనా ప్రాజెక్ట్ మీద పనిచేస్తున్నా, ప్రయాణ ఆలోచన చేస్తున్నా లేదా కొత్తగా ఏదైనా వ్యాపారంలోకి అడుగుపెట్టాలన్నా.. మీ మెదడుకు తోడుగా చాట్‌జీపీటీని సాయం కోరొచ్చు. ఎక్కడికైనా వెళ్లాలి అనుకున్నప్పుడు ఏయే ప్రాంతాలకు వెళ్లొచ్చు? అక్కడేం చూడొచ్చు? ఉన్న ప్రయాణ సౌకర్యాలేంటో చాట్‌జీపీటీ తెలియజేస్తుంది. కొత్తగా వ్యాపారంలోకి అడుగు పెట్టాలనుకున్నప్పుడు.. ఎలా ప్రారంభించాలి? దానికి ఏమేం అవసరం? వంటి సలహాలనూ అడిగి తెలుసుకోవచ్చు.

**జోక్ చెప్పవా?** ఎగ్జామ్‌లో తక్కువ మార్కులు వచ్చాయనీ.. ఆఫీస్‌లో బాస్ తిట్టాడనీ.. అనుకున్నట్టుగా ఏమీ జరగడం లేదనీ.. ఒక్కోసారి మూడ్ మారిపోతుంటుంది. అలాంటి సమయంలో 'ఓ జోక్ చెప్పవా?' అని చాట్‌జీపీటీని అడిగి చూడండి. జోక్ చెప్పడంతో పాటూ, మీరు కోరితే ఒత్తిడి తగ్గించే సూచనలూ, సలహాలను కూడా ఇస్తుంది.

**ఉద్యోగ జీవితంలో..** ఉద్యోగ జీవితంలోకి అడుగుపెట్టడంలోనూ చాట్‌జీపీటీ మీకు సాయపడుతుంది. రెజ్యూమె ప్రిపరేషన్‌లో మీకో గైడ్‌లా వ్యవహరిస్తుంది. ఇంటర్వ్యూను సమర్థంగా ఎదుర్కొనేలా సన్నద్ధులను చేస్తుంది. అంతేనా.. లీడర్‌షిప్, కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి స్కిల్స్‌ను నేర్చుకోవడంలోనూ చాట్‌జీపీటీ ఉపయోగపడుతుంది. ఇ-మెయిల్ రాయడంలోనూ, కవితలను అల్లడంలోనూ చాట్‌జీపీటీది అందెవేసిన చేయి. ఏదైనా భాషలోని అంశాన్ని ఇతర భాషల్లోకి తర్జుమా కూడా చేయగలదు. కాబట్టి ఎవరి అవసరాలను తగ్గట్టుగా వారు చాట్‌జీపీటీని తెలివిగా ఉపయోగించుకుంటే మెరుగైన ఫలితాలు సాధించొచ్చని చెబుతున్నారు టెక్ నిపుణులు.

## చిరంజీవికి ఎంతో ప్రాధాన్యత..!

### బీజేపీ పెద్దల మదిలో ఏముంది..?

రాననుకున్నారా రాలేననుకున్నారా.. అంటూ రాజకీయాల్లోకొచ్చేశారు. అభిమానులే నాకున్న పెట్టుబడి అంటూ ప్రజాజీవితంలో ఎంట్రీ ఇచ్చారు. కానీ.. అంతే స్పీడుగా వెనక్కెళ్లిపోయారు. అదంతా గతం. ఆ తర్వాత చిరంజీవికీ.. రాజకీయాలకు లంకె తెగిపోయింది. సినిమాలే నా ఫస్ట్ ప్రయారిటీ అంటూ ముందుకు వెళ్తున్న చిరంజీవి.. సెకండ్ ప్రయారిటీ ఫలానా అని చెప్పకుండా అభిమాన కోటిని ఆశల పల్లకీలోనే వదిలేశారు. సినిమాల్లోకి ఎలా ఐతే రీఎంట్రీ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ జోరుగా మొదలుపెట్టారో.. రాజకీయాల్లో కూడా అదే సీన్ రిపీటౌతుందని, బాస్ ఈజ్ బ్యాక్ ఔతారనేది సగటు మెగాస్టార్ అభిమాని చిరు కోరికగానే ఉంది. మెగా అభిమానుల్లో ఉన్న ఈ యాస్పిరేషన్లని కొన్ని పార్టీలు సీరియస్‌గా తీసుకుని చిరంజీవి చరిష్మాకు గాలం వేస్తూనే ఉన్నాయి. కాషాయం పార్టీ ఐతే.. మెగా ఫ్యామిలీ మూమెంట్స్‌ని ఓరకంట కనిపెడుతూనే ఉంది. మెగా ఫ్యామిలీ అంటే తొమ్మిది మంది హీరోల బలమైన కూటమి. అందులో పవన్‌కల్యాణ్‌కుండే ఫ్యాన్‌బేస్ ఇప్పటికే పరోక్షంగా బీజేపీ కనుసన్నల్లోనే ఉంది. ఏపీలో బీజేపీతో కలిసి కూటమి కట్టి పవర్లోకొచ్చిన పవన్‌కల్యాణ్%ో% ఆ తర్వాత ప్రధాని మోదీకి బాగా దగ్గరివాడయ్యాడు. డిప్యూటీ సీఎంగా పవన్‌కల్యాణ్ వేసే అడుగులన్నీ బీజేపీ భావజాలానికి సింకవడం.. ఆయనిచ్చే సనాతన సౌండ్ బీజేపీ థియరీకి కోరస్‌గా అనిపించడం.. ఈ పరిణామాలన్నిటినీ ఢిల్లీ కమలనాథులు సైతం ఆసక్తిగా గమనిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవన్‌కల్యాణ్ వ్యూహాత్మక పైచేయి సాధిస్తున్నారన్న విశ్లేషణలు కూడా బీజేపీ నోట్లో నీళ్లూరేలా చేస్తోంది. రేపటిరోజున పవన్ మనోడే అనే ధీమా వచ్చేసింది గనుక.. ఇదే గ్యాప్‌లో మెగా ఫ్యామిలీని పూర్తిగా క్యాప్చర్ చేయడానికి పూనుకున్నట్టుంది కమలం పార్టీ. ఇటీవల ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోదీ ప్లస్ చిరంజీవి.. వీళ్లిద్దరి కాంబినేషనే సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా మారింది. ప్రధాని హోదాలో చీఫ్‌గెస్ట్‌గా పాల్గొన్న మోదీ.. అదే సందర్భంలో మెగాస్టార్‌తో సమానంగా కలిసి నడవడం ఆసక్తికరంగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఇంత సాన్నిహిత్యం ఎక్కడిది.. సమ్‌థింగ్ సమ్‌థింగ్ అంటూ గుసగుసలు కూడా వినిపించాయి. ఇక్కడే కాదు.. మెగా ఫ్యామిలీ మోదీ గుడ్‌లుక్స్‌లో ఉందని చెప్పడానికి సాక్ష్యాలుగా ఫ్లాష్‌బ్యాక్‌లో బోలెడన్ని దృశ్యాలు. అయోధ్యలో మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామ్‌లల్లా ప్రతిష్టాపన సందర్భంగా స్పెషల్ ఇన్వైటీగా హాజరయ్యారు మెగాస్టార్ చిరంజీవి. మూడేళ్ల కిందట నర్సాపురంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ హాజరయ్యారు. అదే వేదికపై ప్రత్యేక ఆహ్వానితుడిగా మెరిశారు మెగాస్టార్ చిరంజీవి. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మిగతా బీజేపీ పెద్దలు సైతం ఇప్పటికీ మెగా టచ్ కంటిన్యూ చేస్తున్నారు. ఏడాది కిందట తెలంగాణ ఎన్నికల సమయంలో హోమ్ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ వచ్చినప్పుడు.. చిరంజీవి, రాంచరణ్ కలిసి ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎజెండా ఏంటన్నది ఇప్పటికీ మిస్టరీనే. అంతకుముందు ట్రిపులార్ పాటకు ఆస్కార్ అవార్డ్ వచ్చిన సమయంలో చిరంజీవి ఫ్యామిలీతో ఢిల్లీలో అమిత్ షా భేటీ అయ్యారు. అభినందనలు మాత్రమేనా మిగతా మంతనాలేమైనా జరిగాయా అనే చర్చ అప్పట్లో తెలుగు పొలిటికల్ సర్కిల్స్‌ని వేడెక్కించింది. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకార ఘట్టంలో మోదీ చేసిన మెగా ఫీట్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. గత లోక్‌సభ ఎన్నికల ముందు చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించడం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మరో ఆసక్తికర నిర్ణయం. ఆ సందర్భంగా.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని చిరంజీవి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేయడం%ో% ఇద్దరి మధ్యా పొగడ్తల జల్లులు కురవడం.. అప్పట్లో ఒక ఇంట్రస్టింగ్ మూమెంట్‌గా నిలిచింది. అదే కిషన్‌రెడ్డి.. ఢిల్లీలోని తన నివాసంలో సంక్రాంతి వేడుకల పేరుతో చిరంజీవిని, మోదీని ఒకే వేదికపైకి చేర్చారు. ఇట్స్ పక్కా పొలిటికల్ అనే కామెంట్లు గట్టిగా వినిపించాయి. తెలుగు రాష్ట్రాల రాజకీయమే ఎజెండాగా మోదీ సహా బీజేపీ పెద్దలు చిరూకు దగ్గరవుతున్నారా? అనే చర్చ సహజంగానే తెరమీదికొచ్చింది. ఇప్పటికే మిషన్ సౌత్ పేరుతో పెద్ద టార్గెట్టే పెట్టుకుంది కమలం పార్టీ. ఆరునూరైనా ఈసారి దక్షిణాదిలో గట్టిగా పాగా వెయ్యాలన్న కసితో పనిచేస్తోంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం తర్వాత.. ఆ కమిట్‌మెంట్ రెండుమూడింతలైంది. కన్నడ నాట పోగొట్టుకున్న దాన్ని తెలంగాణలో చేజిక్కించుకుందామన్న స్ట్రాటజీ గత ఎన్నికల్లో కొంతమేరకు ఫలించింది. రాబోయే ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో మూలాల్ని పటిష్టపర్చుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. అందుకే.. రెండు తెలుగు రాష్ట్రాలకూ కలిపి ఒకటే స్కెచ్ వేసిందా..? మెగాఫ్యామిలీ పేరుతో కొత్త పాచిక వెయ్యబోతోందా..? మళ్లీ ఎన్నికలకు మరో నాలుగేళ్ల దూరం ఉన్నప్పటికీ.. ఇప్పటినుంచే పావులు కదపబోతోందా..? చిరంజీవి అంటే ఒక్క చిరంజీవి మాత్రమే కాదు.. ఆయన బలం, బలగం.. పునాదిరాళ్లు నుంచి విశ్వంభర దాకా%ో% మూడు తరాల ప్రేక్షకులతో ఆయనుకుండే కనెక్టివిటీ.. ఇదంతా కాలిక్యులేటర్లతో కొలిచేది కాదు. తెలుగు సినిమాకు పర్మనెంట్ ఐకాన్‌గా.. 155 సినిమాల మొనగాడుగా ఆయన ఫాలోయింగ్ ఎంతో అందరికీ తెలిసిందే. పైగా.. మెగాస్టార్‌ని ప్రసన్నం చేసుకుంటే మెగా ఫ్యామిలీ మొత్తాన్ని సొంతం చేసుకున్నట్టే. ఆయనకై ఆయన రాజకీయాల్లోకి మళ్లీ రావాలనుకుంటే ఏ ప్రోటోకాలూ అడ్డుకోలేదు. ఆయన నోటి మాటతోనే ఓటు మీటర్లు ప్రభావితమౌతాయని గట్టి నమ్మకముంది. ఆ నమ్మకమే.. కమలం పార్టీని ఊరిస్తోందా..?

### ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన క్యాలెండర్లను విడుదల చేసిన

# వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్

**తారక్ చేయిత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి**

**ధర్మవరం జనవరి 15 సూర్య న్యూస్** పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్, తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి, వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 ఎన్టీఆర్ ఫ్యాన్స్ క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తారక్ చేయూత ట్రస్టు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అభిమాన సంఘం చేస్తున్న పలు సేవలు ప్రజల వద్ద ఎంతగానో మన్ననలు పొందడం నిజంగా గర్వించదగ్గ విషయం. అంతేకాకుండా తారక్ చేయుట ట్రస్టులో రాత్రిపూట అనాధలకు, యాచకులకు, దిక్కులేని వారికి వారి ఇంటి వద్దనే భోజన పంపిణీ చేయడం అనేది గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అనంతరం రామాజీ మాట్లాడుతూ దాతల సహాయ సహకారములతోనే గత కొన్ని సంవత్సరాలుగా రాత్రిపూట అనాధలకు, యాచకులకు, దిక్కులేని వారికి, ఒంటరి వాళ్ళ ఇంటి వద్దకే వెళ్లి భోజనం పంపిణీ చేయడం దైవ సేవగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకి, రమేష్ తారక్, కార్యదర్శి నవ కుమార్, కోశాధికారి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తుకారాం, సభ్యులు గురు, హేమంత్, వేణు, చరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మునగచర్లలో సంక్రాంతి సంబరాలు

**నందిగామజనవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మునగచర్ల గ్రామంలో నిర్వహించబడిన సంక్రాంతి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు పిల్లలతో నృత్యాలు మరియు మునగచర్ల ఉపాధ్యాయులు నాయకులు. సంక్రాంతి విశిష్టతను గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులు బహుకరించడం జరిగింది. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు కు సెల్వాతో కమిటీ వారి చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, సీనియర్ నాయకుడు, కొల్లూరు నాగేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్, కమిటీ చిరుమామిళ్ల,సుజాత, పంగులూరి, వెంకట్రావు, గంటా కృష్ణ సభ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు పెమ్మసాని రమేష్ గంట శ్రీనివాసరావు, బ్రహ్మయ్య,నాయకులు కొల్లూరు నాగేశ్వరరావు, రవీంద్ర ప్రసాద్, చిట్టెమ్మ, చంద్ర, ప్రసాదు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, (బిజెపి )గంటా నవీన్ అభిమానులు పిల్లలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చిన్నగొట్టిగల్లులో యమా రంజుగా జల్లికట్టు

**సంక్రాంతి కనుమ పండుగలు రోజున యువత కెవ్వు కేక**

**చిన్నగొట్టిగల్లు జనవరి 15 సూర్య న్యూస్** సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే అతి ముఖ్యమైనటువంటి ఆటలలో జల్లికట్టు ఒకటి. సంక్రాంతి పండుగ సందర్భంగా కోనసీమ ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహిస్తే, రాయల సీమలోని కొన్ని ప్రాంతాలలో జల్లికట్టు నిర్వహిస్తారు. అయితే ప్రమాదకరమైన ఈ జల్లికట్టు ను అడ్డుకోవడం కోసం పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా, దశాబ్దాలుగా సాంప్రదాయ క్రీడగా జల్లికట్టు కొనసాగుతూనే ఉంది. ఈ జల్లికట్టు పోటీలలో అనేకమంది గాయాల పాలవుతున్నా ఆట మాత్రం ఆగడం లేదు. కనుమ పండుగను పురస్కరించుకుని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లులో జల్లికట్టు ప్రారంభమైంది. ప్రతియేటా కనుమ పండుగ రోజు జల్లికట్టును నిర్వహించడం గ్రామస్తులకు అనాయితీగా వస్తోంది. ఈ జల్లుకట్టు లో కోడె గిత్తల కొమ్ములకు కట్టిన బహుమతులను గెలుచుకునేందుకు యువకులు పోటీపడ్డారు.. కనుమ రోజు మాత్రమే నిర్వహించే చిన్నగొట్టిగల్లులోని జల్లికట్టు పోటీలకు ఒక విశేషం ఉంది. ఈ జల్లికట్టు పోటీలలో పశువులకు ప్రత్యేకంగా పలకలను అమరుస్తారు. పుర విధులలో వదిలిపెడతారు. ఈ ఎద్దులకు ఎదురెళ్లి వాటిని లొంగ తీసుకుని వాటికి కట్టి ఉన్న పలకలను తమ సొంతం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రతి సంవత్సరం నిర్వహించే పోటీ. బాగా పదునైన కొమ్ములతో ఉండే ఎద్దులను లొంగ తీసుకోవడం అంటే ఆషామాషీ విషయం కాదు. ఎవరైతే ఎద్దులను లొంగదీసుకుని వాటికి కట్టిన పలకలను సొంతం చేసుకుంటారో వారు జల్లికట్టు పోటీలలో విజేతలుగా మారినట్టే. అయితే ఒక్కొక్కసారి కొనదేరిన కొమ్మలతో ఉండే ఎద్దులను లొంగ తీసుకోవడం ప్రాణాల మీదకు తెస్తుంది. ఒక్కోసారి తీవ్ర గాయాలు పాలై లేవలేని పరిస్థితికి చేరుకుంటారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కూడా పోగొట్టుకుంటారు. ఈ ఏడాది జల్లుకట్టు ఆట లో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ప్రజలు మాత్రం ఆసక్తికారంగా ఏద్దల పండగను తిలకించడం విశేషం ఈ కార్యక్రమంలో మండల కస్టర్ ఇంచార్జి కొటేషన్ కుమార్ మోహన్ రెడ్డి టీచర్ పెద్ద రెడ్డప్ప దాము కృష్ణమూర్తి యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాకర్ల

**అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్న కాకర్ల**

**ఉదయగిరి జనవరి 15 సూర్య న్యూస్ :** కలిగిరి మండలం పోలంపాడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయమును ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సందర్శించి, పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి పోలేరమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ నిండుగా ఉండాలని కోరుకున్నారు. పోలేరమ్మ అమ్మవారి గుడికి దగ్గరలో ఉన్న పోలంపాడు చెరువు కట్టను,పరిసర ప్రాంతాలను పరిశీలించి అక్కడి సమస్యలను నాయకులను, గ్రామస్తులను అడిగి తెలుసుకొని, త్వరలోనే వాటి పరిష్కారమునకు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఈ కనుమ పండుగ నియోజకవర్గ ప్రజలందరికి, పాడి పశువులను ప్రేమించే రైతన్నలకు మధుర జ్ఞాపకాలను మిగిలించాలని ఆకాంక్షిస్తూ కనుమ శుభాకాంక్షలను ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# హర హర మహాదేవ శంభో శంకర

### నీలకంఠుని రథోత్సవం.. భక్తజన పరవశం...చేనేతపురిలో నేటి నుంచి సంబరాలు

### నెల రోజులపాటు వేడుకలు....ఏటా లక్షలాది మంది భక్తుల రాక

### ఎమ్మిగనూరు జాతర సంబరం అంబరాన్నంటింది: డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 15 సూర్య న్యూస్ :** హరోంహర.. భక్తజన సంరక్షక నామస్మరణతో ఎమ్మిగనూరు పట్టణం మారుమ్రోగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణ.. మంగళవాయిద్యాల నడుమ సాగిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం భక్తజన సంద్రంగా మారింది. అశేష భక్తుల హర్షధ్వానాల మధ్య జాతర సంబరం అంబరాన్నంటింది. బుధవారం సాయంత్రం 5.55 గంటలకు మొదలైన మహా రథోత్సవంలో 2లక్షలకు పైగా భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువైన నీలకంఠునికి పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం తేరుబజారు వరకు ఉత్సవమూర్తి ముక్కంటిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామిని పీఠంపై అధిష్టింపజేసి హోమం చేపట్టారు. పూర్ణకుంభంతో స్వామికి నైవేద్యం సమర్పించి హోమం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథంపై అధిష్టింపజేసి హారతిపట్టారు. ఆ తర్వాత భక్తజనుల శివనామ స్మరణ నడుమ రథం కనులపండువగా ముందుకు కదిలింది. రథం లాగి స్వామి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథోత్సవం శ్రీపూర్కండేయస్వామి ఆలయం వరకు చేరుకోగానే స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహారథాన్ని తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విశిష్ట పూజా ఘట్టాలు, నందికోళ్ల సేవ , గొరవయ్యల నృత్యాలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రవూలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**జాతర ప్రత్యేకత:-** మహారథోత్సవం ముగిసిన అనంతరం తేరుబజారు ప్రాంతం షాపింగ్ మాల్ గా మారిపోతుంది. మట్టి గాజుల నుంచి గృహోపకరణాల దాకా జాతరలో దొరకని వస్తువంటూ ఉండదు. నవదంపతుల కొత్త కాపురానికి అవసరమైన సామగ్రిని జాతరలోనే కొనుక్కోవడం ఓ ఆచారం. ఒంగోలు గిత్తలు, దేశవాళీ పశువులు అమ్మకానికి వస్తాయి. బండ్లు, నాగళ్లు తదితర వ్యవసాయ సామగ్రి కూడా లభిస్తుంది. గయోపాఖ్యానం, కురుక్షేత్రం తదితర పౌరాణిక నాటకాల ప్రదర్శన ఉంటుంది. రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శనలు ఉంటాయి. భోజన ప్రియులకైతే కడ్డీలతో కాల్చిన మాంసం నోరూరిస్తుంటుంది. జాతర సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తారు.

**రథోత్సవంలో ప్రముఖులు:-** నీలకంఠేశ్వరస్వామి రథోత్సవంలో ఎమ్మిగనూరు ఇంచార్జ్ బుట్టా రేణుక, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయనాగేశ్వరరెడి ఎంపీ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, , వైసీపీ నాయకులు రుద్రగౌడ్,తదితరులు పాల్గొన్నారు.








### చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న...

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం జనవరి 15 సూర్య న్యూస్** పట్టణంలోని ప్రసిద్ధ చౌడేశ్వరి అమ్మవారిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్శనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, భక్తులకు దీవెనలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "చౌడేశ్వరి అమ్మవారి ఆశీర్వాదంతో ధర్మవరం పట్టణం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం ఇక్కడని ప్రజల జీవితాలలో శాంతి, సుఖం తీసుకొస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, స్థానిక నాయకులు మరియు ప్రజలంతా మంత్రికి అభినందనలు తెలియజేశారు.





## జనసేన పార్టీని బలోపేతం చేద్దాం..

**చంద్రగిరిఇంచార్జి దేవర మనోహర్**

**చిన్నగొట్టిగల్లు జనవరి 15 సూర్య న్యూస్** జనసేన పార్టీని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేద్దామని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దేవర మనోహర్ అన్నారు. బుధవారం యడంవారిపల్లి నందు జనసేన పార్టీ మండల ఇంచార్జి కొమ్మిశెట్టి రూపేష్ ఆధ్వర్యములో జనసేన పార్టీ క్యాడర్తో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు మండలం లో పార్టీ బలోపేతం గురించి పార్టీ క్యాడర్ కి ఉన్న సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీ ఇంచార్జిలు ,గుండాల రమేష్ , గుండాల రమేష్ ,బాలిశెట్టి తాయారమ్మ , చిట్టి చెంగయ్య ,బొడ్డు జయశంకర్ , అమాస సతీష్ , రంపం మురళి , జె వినోద్ ,లౌశెట్టి రాజ శేఖర్ ,దుర్గం భరత్, ముద్రగిరి గురు ,యడం మధు , రెడ్డెప్ప ,నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.



### సంక్రాంతి పండుగను పురస్కరించుకొని

# ముగ్గుల పోటీలు

**నంద్యాల జనవరి 15 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో 19వ వార్డు పాన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,సుమారు 60 మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పట్టణ తాలూకా ఎస్పై ధనమ్మ హాజరయ్యారు, మహిళలు ముగ్గులు వేసిన ప్రాంగణాన్ని కలియతిరిగి మహిళలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు, ఎస్పై ధనమ్మ స్థానిక టిడిపి నాయకులు 19వ వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు తిరుమల గౌడ్, బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఫ్రెష్ కుక్కర్ భావన, న గెలుపొందారు, రెండవ బహుమతి లంకె బిందె ,జయశ్రీ,ను గెలుపొందారు. మూడవ బహుమతి ఫ్యామిలీ గ్యారేజ్ చరిత,గెలుపొందారు. ఈకార్యక్రమంలో తాలూకా si ధనమ్మ 19వార్డు టిడిపి ఇంచార్జ్ కోడూరు జగదీశ్, సీనియర్ నాయకుడు కంభగౌని తిరుమలగౌడ్,విద్యాకమిటి ఛైర్మెన్ నాగార్జున,జనసేన శ్రీకాంత్, బిజెపి నాగభూషణం,కుమార్,చలపతి నాగమద్దిలేటి ,టిడిపి కార్యకర్తలు సుబ్బయ్య,భాష,సతీష్,రామ్ నరసింహ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# ఘనంగా మంత్రి సవిత జన్మదిన వేడుకలు

**పెనుకొండ జనవరి 15 సూర్య న్యూస్** రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. మొదట హిందూపురం శ్రీ సాయి సదన్ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమానికి రూ. 2లక్షల 116 నగదు విరాళం అందజేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా పెనుకొండ కు రావటం జరిగింది. క్రేన్ లతో గజమాలలు, కేక్ కట్ చేశారు. అధికారులు, అధికారులు తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు శ్రీ రామ్ యాదవ్, నీరుగంటి చంద్ర,డీవీ ఆంజనేయులు, చిన్నప్పయ్య, బాలాజీ, సోము, నంజుండ,5 మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











సూర్య

గురువారం 16 జనవరి, 2025

# సంక్రాంతి శోభతో... కలకలలాడిన మహానంది

**సాంప్రదాయాలు ఉట్టిపడేల క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు**

**మహానంది జనవరి 15 సూర్య న్యూస్** మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి వార్లకు పీఠార్చనలు,సంక్రమణఅభిషేకం,ఖడ్గమాలార్చన చేసి





ఉత్సవర్లకు తిరుమంజన సేవ, పుణ్యాహ జల సంప్రోక్షణ కార్య క్రమాలు వైభవంగా జరిగాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించే విధంగా మహానంది క్షేత్రంలో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటా పాటలతో భక్తులకు చక్కటి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి క్షేత్రంలో ఈ దృశ్యాలను చూసిన భక్తులు, గ్రామస్తులు రానురాను సాంప్రదాయాలు కనుమరుగ అవుతున్న తరుణంలో సంస్కృతి సంప్రదాయాలను తెలిసే విధంగా చక్కటి హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటపాటలతో సాంప్రదాయాలను గుర్తుచేసిన ఆలయ అధికారులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# గోజాతి సంరక్షణ... మహోన్నతమైన వ్రతం

**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ**

**కర్నూలు జనవరి 15సూర్య న్యూస్** గోజాతి సంరక్షణ మహోన్నతమైన వ్రతమని, గో సంతతి వృద్ధితోనే లోకం సుభిక్షంగా ఉంటుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ





అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరశివారులోని గోదాగోకులంనందు వెలసిన శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు కనుమ పండుగ సందర్భంగా గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గోపూజా కార్యక్రమంలో వారు అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి బృందానన రామానుజ జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు అర్చకులు రమేశ్ బట్టర్ ఆచార్యులు, యం.రాంభూపాల్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, రాధాకృష్ణ పి.వి.సుబ్రమణ్యం, పాలాది సుబ్రహ్మణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాల సుధాకర్, బచ్చు నాగ సురేశ్, వేముల ఎల్లయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కనుమ పండుగ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరంతో పాటు మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గోపూజ తోపాటు గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు నిర్వహించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు.

# ప్రక్కిలంక మావుళ్ళమ్మ కు బంగారపు బొట్టుబిళ్ళ సమర్పించిన రామరాజు దంపతులు



**తాళ్ళపూడి జనవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ప్రక్కిలంక గ్రామం లో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో సంక్రాంతి పండుగ సందర్భం గా గ్రామస్తులు విశేష పూజలు నిర్వహించారు గ్రామస్తులు ప్రతి పౌర్ణమికి అమ్మవారికి చీరసారెలు నైవేద్యాలు బాణసంచా డప్పు వాయిద్యాలతో ఉరేగింపుగా వచ్చి పూజలు నిర్వహిస్తూఉంటారు బోగి పౌర్ణమి కలిసి రావడం తో సోమవారం ఆలయానికి భక్తులు పోటెత్తారు బుదవారం కనుమ పండుగ సందర్భం గా పల్ల%శీ%ట్ల రామరాజు తులసీ దేవి దంపతులు అమ్మవారికి కుంకుమ పూజ చేసి 25,000 రూపాయల విలువగల బంగారు బొట్టు బిళ్ళ అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ వారు పాల్గొన్నారు .

# వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ

**తాళ్ళపూడి జనవరి 15 సూర్య న్యూస్ :** మనకే కాదు మరికొంత మంది వృద్ధుల జీవితాలలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆశతో మా నాన్న జోడాల పుల్లారావు



స్మారకార్థం 20 మంది వృదులకు 6000 విలువ చేసే చీరలు పంపిణీ చేయడం జరిగినది అని జోడాల వెంకట్ అన్నారు. మా కుటుంబం మొత్తం బొర్రంపాలెం గ్రామం లో ఇలా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని తదుపరి ప్రతీ ఏటా ఇలా చేయాలని తలచినట్లు జోడాల అన్నారు ఈ కార్యక్రమం లో శ్రీమతి రమాదేవి, జోడాల పునీత్, రుచీర్ , సోదరీ మరియు, స్వాతి, మేనకోడళ్ళు కీర్తన, అనుష,తల్లి వరలక్ష్మి పాల్గొన్నారు. పిల్లలు అందరూ వృద్ధుల ఆశీర్వచనాలు పొందారు.

# ఐఎఫ్ ఎల్ ఎస్ ఫైనాన్స్ సర్వీసెస్ కొత్త బ్రాంచ్

**ఓపెన్ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం: మేనేజింగ్ డైరెక్టర్ సురేష్**

**ధర్మవరం జనవరి 15 సూర్య న్యూస్** పట్టణంలో కొత్త బ్రాంచ్ ఓపెన్ చేసి యువతకు ఉపాధి కల్పిస్తాం ఐ ఎఫ్ ఎల్ ఎస్ ఫైనాన్స్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బ్యాంకింగ్ రంగంలో ఎక్స్పెన్ ఉంది కోటక్ మహేంద్ర బ్యాంక్ లో బ్యాంక్ మేనేజర్ గా హెచ్డిఎఫ్సి బ్యాంకులో బ్యాంక్ మేనేజర్ గా పనిచేసి ఇప్పుడు ఐఎఫ్ ఎల్ ఎస్ ఫైనాన్స్ సర్వీస్ కంపెనీని స్థాపించడం జరిగింది గత ఒకటిన్నర సంవత్సరం నుంచి 650 కోట్ల రూపాయలు మా సంస్థ ఫైనాన్షియర్ పూర్తి చేసాము మొత్తం మీద 16 బ్రాంచెస్ నీకూడా స్థాపించాము . %×ఖీూూ అం ఖ శ్రీశుఖఅం ంబజూవతీ ఖుతీఎవ్ , ×ఖీూూ అం ష్టుజఅఅస్త్ర ుబతీజూబం ఒథ్ష్ట 63 ం ఖుఅనం ఖఅఐ చీదీఖీజం% ఇక్కడ మనకు వచ్చేసి అన్ని రకాల లోన్స్ ని మేము ప్రైవేడ్ చేస్తున్నాము, 63 ంబ్యాంకులు నాన్ బ్యాంకులతో మేము ఇలాంటి సర్వీసెస్ లు అన్ని కూడా ప్రైవేడ్ చేస్తున్నాం అన్ని రకాల లోన్స్ , పర్సనల్ లోన్స్ 50 లక్షలు, వ్యాపార లోన్స్ 10 లక్షల నుండి కోటి రూపాయలు





వరకు, డాక్టర్ లోన్స్ షూరిటీ అండ్ సెక్యూరిటీ లేకుండా కోటి రూపాయలు వరకు, ఓవర్ డ్రాఫ్ట్ (%శీణ%) లోన్స్ , హెల్త్ ఎక్విప్మెంట్ లోన్స్ , హోమ్ నిర్మించడం కోసం 10 కోట్ల వరకు హోమ్ లోన్స్ కల్పిస్తున్నాం, పాఠశాల లేదా కళాశాల ఆస్తిపై రుణాలు, గృహ రుణాలు ఇలా అన్ని రకాల లోన్స్ మేము ప్రొవైడ్ చేస్తున్నాము మీకు ఎటువంటి లోన్ సహకారం కావాలన్నా ఐఎఫ్ ఎల్ ఎస్ ఫైనాన్సర్ సర్వీసెస్ బ్రాంచ్ మేనేజర్, సెల్ 9603661204 , or tol free number 18002966999 ని సంప్రదించండి ,మీకు సర్వీస్ ఛార్జ్ లేకుండా 2 లక్షలరూపాయల నుండి 100 కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్ లోన్ సర్వీసెస్ చేస్తున్నాము దీనిని ధర్మవరం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము అని అన్నారు అనంతరం ధర్మవరం నిరుద్యోగ యువతలు మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ ను పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.


# పొట్టిపాడు టోల్ గేటు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**గన్నవరం జనవరి 15 సూర్య న్యూస్ :** ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్గేట్ వద్ద ఏపీఎస్ఆర్టీసీ జంగారెడ్డిగూడెం డిపో బస్సును వెనకనుండి ఢీకొన్న కారు అతియాగంగా మద్యం మత్తులో దూసుకు వచ్చి టోల్గేటు వద్ద ఆగి ఉన్న బస్సును వెనక నుండిబలంగా ఢీకొన్న కారు విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు వెళ్లే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదం కారు డ్రైవర్ కు స్వల్ప గాయాలు కారు నడుపుతున్న వ్యక్తి హనుమాన్ జంక్షన్ ఎలక్ట్రికల్ పవర్ సబ్ స్టేషన్ లో ఉద్యోగి ఎండి భాషగా గుర్తింపు సంఘట స్థలానికిచేరుకుని ఆత్కూరు పోలీసులుపూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# చిన్నహ్యాట శేషగిరికే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కేటాయించాలి

**- హొళగుంద తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య**

**హొళగుంద జనవరి 15 సూర్య న్యూస్:** ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ స్థానాన్ని ఎస్సీ రిజర్వుడు చేసినందుకుగానూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి హొళగుంద మండల



కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని పార్టీలో కట్టుబడి పనిచేసిన చిన్నహ్యాట శేషగిరికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 1999వ సంవత్సరంలో క్రియాశీల సభ్యుడిగా చేరిన చిన్నహ్యాట శేషగిరి పార్టీకి విశేష సేవలను అందిస్తూ అంచలంచలుగా దిగువ స్థాయి నుంచి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారనీ,దానికి తోడుగా గత 26 సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శాసనసభ ఎన్నికలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల విజయానికై విశిష్ట ప్రణాళికలను రచించి పార్టీ అభ్యర్థుల విజయానికి తనదైన శైలిలో పాటుపడ్డారన్నారు. తెలుగుదేశం పార్టీలో నిష్కల్మషుడు వివాదరహితుడిగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సుపరిచితుడైన విద్యావంతుడు,అనుభవజ్ఞుడు రాజకీయ కోవిదుడైన చిన్నహ్యాట శేషగిరి శాసనసభ ఎన్నికల్లో బనగానపల్లె, మంత్రాలయం నియోజకవర్గపు ఎన్నికల సమన్వయకర్తగా కూడా తన సేవలనందించారనీ,అలాంటి చిన్నహ్యాట శేషగిరి గతంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర దళిత నాయకులుగా ప్రఖ్యాతిగాంచి, దళిత బడుగు బలహీన వర్గాలతో పాటు సకల సమూహాలను సమిష్టిగా సమైక్యతతో ఏకం చేస్తూ, అందరికీ సానుకూలమైన వ్యక్తిగా కార్య సాధకుడిగా ప్రజా పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. కాగా గతంలో ఆలూరు అసెంబ్లీ స్థానానికి ఎస్సీ రిజర్వుడు స్థానం కేటాయించగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మసాలా ఈరన్న విజయ దుందుభి మోగించి శాసనసభ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఎస్సీ రిజర్వేషన్ రాకపోగా, ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఎస్సీ సమూహాన్ని గుర్తిస్తూ ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ స్థానాన్ని ఎస్సిలకు రిజర్వ్ చేయడం హర్షించదగ్గ విషయం. అయితే ఇప్పటివరకు ఆలూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల వారు మార్కెట్ యార్డ్ చైర్మన్లుగా నియమించబడ్డారు,కానీ హొళగుంద మండలానికి ఆలూరు మార్కెట్ యార్డులో సముచిత స్థానం లభించకపోయినందున ఈసారి తప్పకుండా హొళగుంద మండలాన్ని గుర్తిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా మంచిపట్టున్న అపార అనుభవజ్ఞ దళిత నాయకుడు మరియు టిడిపి సీనియర్ నాయకులైన చిన్నహ్యాట శేషగిరికే తప్పకుండా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కేటాయిస్తేనే పార్టీ కోసం పాటుపడిన వారి సేవలకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కుడ్లూరు ఈరప్ప టిడిపి సీనియర్ నాయకులు తోక వెంకటేష్, టిడిపి యువ నాయకులు గిరి, ఖాదర్ బాషా, దిడ్డి సిద్ధప్ప, వలి భాష, ఐటిడిపి హనుమంతు, టిఎన్ఎస్ఎఫ్ మల్లి, జమ్మయ్య, బంగారప్ప,గాదిలింగ,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటీసి హనుమంతప్ప మరణం మరకట్టు గ్రామ వైకాపా పార్టీలో తీరనిలోటు

**- ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) జనవరి 15 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మరకట్టు వైసీపీ సీనియర్ నేత మాజి ఎంపిటిసి హనుమంతప్ప హఠాన్మరణం పార్టీకి తీరనిలోటని ఆలూరు




నియోజకవర్గం ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హనుమంతప్ప మృతి పార్టీకి తీరని లోటని, వైకాపా పార్టీ కోసం తుది శ్వాస వరకు ఆయన పనిచేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం పార్థివ దేహానికి పూల మాల వేసి సంతాపం తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు టిడిపి సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరికే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కేటాయించాలి

**- తెదేపా యువ నాయకులు,బుడగ జంగాల నాయకులు ఇప్పె లక్ష్మన్న**

**హొళగుంద జనవరి 15 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి యస్సి రిజర్వుడు కాబడినందున తెలుగుదేశం పార్టీ అధిష్టానం





మరియు ఆలూరు తాలూకా నాయకులు ఆలూరు అసెంబ్లీలో మెజారిటి ఓటు బ్యాంకు కలిగిన మాదిగలకు సముచిత స్థానం కల్పించేలా గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికై అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్ర దళిత నాయకులు టిడిపి సీనియర్ నేత చిన్నహ్యాట శేషగిరికే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కేటాయించి బలపరచాలని టిడిపి యువనాయకులు,బుడగ జంగాల నాయకులు ఇప్పె లక్ష్మన్న కోరారు. ఆలూరు నియోజకవర్గంలో ఎన్నడూ ఏ పదవిని ఆశించకుండా తెలుగుదేశం పార్టీ సమిష్టి సాధికారాతకై రాజిలేని సేవలను అందిస్తూ పార్టీ విజయమే ప్రథమ లక్ష్యంగా గత 30 సంవత్సరాలుగా వివిధ టిడిపి అభ్యర్థుల విజయానికై విశేషంగా కృషి చేయడంతో పాటు టిడిపి తరుపున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించి,కాగా నేటి వరకు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులకు అవకాశం కల్పించినప్పటికీ, ఇప్పటిదాకా హొళగుంద మండలానికి తగిన గుర్తింపు లభించకపోగా, ఇప్పటికైనా హొళగుంద మండలానికి సమూచిత స్థానం కల్పిస్తూ తెలుగుదేశం అధిష్టానం ఈసారి మాత్రం తప్పకుండా సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరికే మార్కెట్ యార్డు చైర్మన్ గా అవకాశం కల్పించాలని ఇది నియోజకవర్గంలోని వివిధ దళిత సంఘాల మరియు నాయకుల అభిలాష అని వెల్లడించారు.

# మంత్రి సవితమ్మను ఆశీర్వదించిన కురుబ కులస్తుల గుడి కట్ల పూజారులు

**గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం ఇప్పించాలని వినతి**

**పెనుకొండ జనవరి 15 సూర్య న్యూస్** పెనుకొండ నందు బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పుట్టినరోజు సందర్భంగా కురుబ కుల దైవాల పూజారులు మంత్రి సవితమ్మను ఆశీర్వదించి , కురుబ కుల పూజారులకు గౌరవ వేతనం ఇప్పించాలని మంత్రికి వినతి పత్రాన్ని అందించారు, మసీదులలో ప్రార్థన చేసే వాళ్లకి, చర్చిలో పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వము గౌరవ వేతనం ఇచ్చే నట్లు మేము కూడా పూజారులుగా దేవునికి సేవ చేసుకుంటూ ఉన్నామని, మా కులంలో పూజారులుగా గుర్తించి గుడికట్లకు పూజలు చేస్తుండడం వలన రాష్ట్ర ప్రభుత్వము మమ్మల్ని గుర్తించి అన్ని మతాలలో ఇచ్చే విధంగా మాకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రాన్ని సమర్పించారు, అలాగే రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పకు కూడా వినతి పత్రాన్ని అందించారు, వారు ఈ





విషయంపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు మీ యొక్క సమస్యను పరిష్కరించి గౌరవ వేతనము ఇవ్వటానికి కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ,వేణుగోపాలచార్యులు, రమేష్ బాబు, గుడికట్ల పూజారులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సీసీ రోడ్లలను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి జనవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పెద్దేవం గ్రామంలో 43.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు టీడీపీ నాయకులు నామన పరమేశ్వరరావు, కోడి శంకర్, బోడపాటి గంగరాజు పాల్గొన్నారు.

## మటన్‌తో పోటీపడిన నాటుకోడి మాంసం



**పులివెందుల జనవరి 15 సూర్య న్యూస్:** కనుమ పండుగను పురస్కరించుకొని కడప జిల్లా పులివెందులలో మాంసం ధరలు ఆకాశన్నంటాయి, పులివెందులలో మటన్ ధరలతో నాటుకోడి మాంసం ధరలు పోటీపడింది, కేజీ మటన్ 800రూ" ఉండగా నాటుకోడి ధర కూడా 800రూ" ఉండడం, అలాగే బాయిలర్ కోడి మాంసం ధర 200రూ" ఉన్నాయి కనుమ పండుగ కావడంతో ప్రజలు కూడా ధరలను లెక్కచేయకుండా మాంసం కొనుగోలు చేశారు.

## డ్రోన్ కెమెరాతో అసంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

**మహానంది జనవరి 15 సూర్య న్యూస్:** డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం



మహానంది మండలం బసాపురం గ్రామ సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఓపెన్ డ్రింకింగ్ కార్యక్రమంలో భాగంగా, చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై, నిఘా ఉంచామన్నారు.ఎస్సై వేంట మహానంది పోలీస్ సిబ్బంది, శేఖర్,కిషోర్ ,శేషన్న,మురళి తదిరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**మహానంది జనవరి 15 సూర్య న్యూస్:** విద్యుద్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు..నంద్యాల – గిద్దలూరు జాతీయ రహదారి సమీపంలోని పొలంలో పాడి గేదే మేత మేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందని స్థానికులు తెలిపారు. గేదెల విలువ రూ.80వేలు అని రైతు గూడ పోగుల శ్రీనివాసులు తెలిపారు.

## శ్రీశైలం ఘాట్లో పల్టీలు కొట్టిన కారు






**శ్రీశైలం జనవరి 15 సూర్య న్యూస్** శ్రీశైలం ఘాట్ రోడ్లో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం రాజమండ్రి, జంగారెడ్డిగూడెంకు చెందిన 5 మంది భక్తులు శ్రీశైలం వస్తుండగా, కారు అదుపుతప్పి 2 పల్టీలు కొట్టి పక్కనే ఉన్న చెట్లల్లోకి దూసుకెళ్లింది. ఇష్టకామేశ్వరి ఆలయ ప్రవేశం గేటు సమీపంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## టీడీపి సీనియర్ నాయకులు అబూ సాలెహ మృతి


## సంతాపం తెలిపినప్రత్తిపాటి



**చిలకలూరిపేట జనవరి 15సూర్య న్యూస్** పట్టణానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అబు సాలేహ నేడు మృతి చెందారు వారి పార్థివ దేహాన్ని స్థానిక 10 వ వార్డు లోని వారి స్వగృహం వద్ద బంధు మిత్రుల సందర్శనార్థం ఉంచారు అంత్యక్రియలు నేడు సాయంత్రం జరుగుననీ వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆబూసాలేహ అకాల మృతి పట్ల శాసనసభ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితర నాయకులు పుర ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముక్కంటికి వెండి వస్తువులు వితరణ





**శ్రీకాళహస్తి జనవరి 15సూర్య న్యూస్** శ్రీకాళహస్తీశ్వరస్వామికి బుధవారం ఇద్దరు భక్తులు రూ.3.80లక్షల విలువ చేసే వెండి వస్తువులు వేర్వేరుగా వితరణ చేశారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా బోధపూర్ కు చెందిన కీర్తన సాయి అనే భక్తురాలు వెండి నాగపడగ విరాళంగా అందించారు. ఇక మన రాష్ట్రంలోని రాజమండ్రికి చెందిన విజయశంకర్ అనే భక్తుడు వెండి శంఖం విరాళంగా ఇచ్చారు. ఆలయ అధికారులు ఈ వెండి వస్తువులు స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా దాతలకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కనుమ సందర్భంగా గోపూజా మహోత్సవం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 15 సూర్య న్యూస్** కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం బుధవారం గోపూజ







మహోత్సవాన్ని నిర్వహించింది. ఆలయ ప్రాంగణములోని శ్రీ గోకులంలోనూ మరియు దేవస్థానం గో సంరక్షణశాలలోనూ ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కనుమ పండుగ సందర్భంగా ఈ రోజు నిత్య గోసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్రమములో ముందుగా ఆలయములోని శ్రీగోకులం వద్ద లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీసూక్తం తోనూ, గోఅష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించబడ్డాయి. గోవులకు మరియు గోవత్సాలకు (ఆవుదూడలకు) నూతన వస్త్రాలు సమర్పించడం జరిగింది. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి.ఆ తరువాత దేవస్థానం గో సంరక్షణశాలలోని శ్రీకృష్ణుని విగ్రహానికి పూజాదికాలను జరిపించడం జరిగింది. తరువాత గోవులకు సంప్రదాయ బద్ధంగా పూజాదికాలు జరిపి నూతన వస్త్రాలను సమర్పించారు.అదేవిధంగా ఈ విశేష కార్యక్రమములో వృషభాలకు కూడా సంప్రదాయబద్ధంగా పూజాదికాలతో గ్రాసం అందజేయబడింది.కాగా మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం అభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

## అనాధ పిల్లలమధ్య జన్మదిన వేడుకలు

# జరుపుకున్న మంత్రి

**హిందూపురంజనవరి 15 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని శ్రీ సత్యసాయి సేవా సదన్ అనాధాశ్రమంలో అనాధ విద్యార్థులు మధ్య కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు బుధవారం జరుపుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అనంతరం





విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటుచేసి ,యూనిఫామ్ అంద చేసిన సవితమ్మ మీకు అన్నివిధాలుగా అండగా ఉంటానని కష్టపడి బాగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలియచేసిన సవితమ్మ ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సత్యసాయి బాబా చూపించిన ఆధ్యాత్మిక, సేవా మార్గం మనందరికీ ఆచరణీయం.ప్రతి ఏటా నా జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.విద్యార్థుల సంక్షేమం కొరకు రెండు లక్షలు రూపాయలు చెక్కును ఆశ్రమ నిర్వహకులకుఅందచేశారు.ప్రతి సంవత్సరం నా జన్మదిన వేడుకలు అనాధ ఆశ్రమం లోనే నిర్వహించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు.రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు సత్యసాయిబాబా యొక్క ఆశీస్సులు ఉండాలని అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్, అనంతరం అనాధ పిల్లల మధ్యకూర్చుని భోజనం అరగించారు.ఈ కార్యక్రమం లో కల్లు రామకృష్ణప్ప, హరి, సేవాసదన్ నిరాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల లో కనుమ రోజున ఆకట్టుకున్న ముగ్గు



**పులివెందుల జనవరి 15 సూర్య న్యూస్:** సంక్రాంతి సంబరాలు భాగంగా మూడవరోజు కనుమ పండుగను పురస్కరించుకొని, పులివెందుల పట్టణంలోని కడప రోడ్లో ఉన్న భారతి నగర్ లో నందిని అనే మహిళ వేసిన ముగ్గు అందరినీ ఆకట్టుకుంది, కనుమ,పండుగ సూచికగా కోయ్ కోయ్ అని కోడిబొమ్మను ముగ్గు అందర్నీ ఆకట్టుకుంది, ఇటీవల సోషల్ మీడియాలో కోయ్ కోయ్ కోడిని అనే పాట ఫేమస్ కావడంతో, ఈ ముగ్గు కు ప్రాతన్యత సంచరించుకుంది.

## మూడో పట్టణ సీఐకి పట్టణ పౌరుల సన్మానం

**నంద్యాల జనవరి 15సూర్య న్యూస్** పట్టణంలోని మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడిని పట్టణ పౌరులు,యువత సన్మానించారు. బుధవారం మూడో పట్టణ సీఐగా కంబగిరిరాముడు




బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని యువత ఆయన గతంలో కుందూ వరదల సమయంలో కోవిడ్ –19 సందర్భంగా విధించిన లాక్ డౌన్ సమయంలో పట్టణ ప్రజలకు ప్రాణాలకు తెగించి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ..యువతను సన్మార్గంలో నడిచేలా ప్రోత్సహించడంలో ఫ్రెండ్లీ పోలీస్ గా పేరు గాంచారు. ఆయన సన్మానించిన వారిలో దేశపోగు నాగేశ్వరావు, మిద్దె సీతారామయ్య, కె. మధుకృష్ణ, ఎస్. రాజేష్, యువరాజు, మిద్దె వెంకట సుబ్బయ్య, ఇల్లూరి రాజ్ కుమార్, దేశపోగు మధు, పి.రఘు, ఎ. రామకృష్ణ, రాచపూడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో పత్రిక విలేకరి కోటి సంజన్న

### పత్రికా రంగం మరియు ప్రజా సంఘాలతో పనిచేసిన అనుభవము

### గతంలో ఆలూరు మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా కూడా పనిచేసిన సంజన్న

### యువతకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్న సంజన్న

**ఆలూరు (రూరల్) జనవరి15సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి ఈసారి ఎస్సీ రిజర్వుడ్ కావటం ఎంతో హర్షించదగ్గ విషయమని పాలూరు నియోజకవర్గం ఆస్పరి మండలానికి చెందిన పత్రికా విలేఖరి సంజన్న హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన ఈసారి మార్కెట్ యార్డు చైర్మన్ అవకాశాన్ని ఎస్సీ సామాజిక వర్గంలో చాలామంది పోటీ పడుతున్నారు. అయితే ఇదే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి తాను కూడా పోటీపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గం లో ఆస్పరి మండలం నుండి ప్రాతినిథ్యం వహిస్తూ ప్రజా ఉద్యమాలలోనూ, అటు పత్రిక రంగంలోనూ ఎంతో అనుభవంతో మండలంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, పట్టబద్రుడిగా ఉండి 2004 సంవత్సరం నుండి పార్టీలో క్రియాశీలకంగా పని చేసినందుకుగాను గతంలో 2018 సంవత్సరంలో అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఇదే ఆలూరు మార్కెట్ యార్డుకు డైరెక్టర్ గా కూడా పనిచేశానని అన్నారు. అంతేకాకుండా గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో పార్టీకి వెన్నుదన్నులా ఉండి నియోజకవర్గంలో పార్టీ నిర్వహించే ఎన్నో కార్యక్రమాలను సైతం తాను ముందుండి పనిచేశానన్నారు. 2006 సంవత్సరంలో జడ్పిటిసి ఎన్నికల్లో మాజీ మంత్రి మారెప్ప సోదరునికి వ్యతిరేకంగా జడ్పిటిసిగా పార్టీ పరంగా పోటీ చేసినట్లు తెలిపారు. 2016 నందు ఏపీ మోడల్ స్కూలు ప్రథమ చైర్మన్ గా కూడా వీధిలో నిర్వహించినట్లు తెలిపారు. 2014 నందు జన్మభూమి కమిటీలో మెంబర్గా కూడా పనిచేశానని గుర్తు చేశారు. వీటన్నిటితో పాటు తన కుటుంబం కూడా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు తన తల్లి కోటి తాయమ్మ 2013 నుండి 2018 వరకు ఆస్పరి సొసైటీ డైరెక్టర్గా ఆ తర్వాత ఆస్పరి మేజర్ గ్రామపంచాయతీలో రెండుసార్లు వార్డు మెంబర్లుగా కూడా నిలిచారని గుర్తు చేశారు. ప్రత్యేక కొండ తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో రెండుసార్లు కూడా పార్టీ కోసం పార్టీ నియమించిన అభ్యర్థి వీరభద్ర గౌడ్ మరియు సుజాతమ్మల గెలుపు కోసం కూడా పార్టీ పరంగా ఎనలేని కృషి చేసిన ఘనత తమదని సూచించారు. గతంలో వైకాపా ప్రభుత్వానికి



వ్యతిరేకంగా పార్టీ సూచించిన మేర వైకాపా ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుచెబుతూ తెలుగుదేశం పార్టీ పరంగా చురుకుగా పోరాటాలతో పాటు ధర్నాలు ,రాస్తారోకోలు, చేసి వైకాపా మంత్రి సోదరులపై సైతం పోటీకి సై అంటూ అప్పట్లో వారితో విభేదాలు పెట్టుకొని కేసులు సైతం తమపై వేసుకొని పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఎన్నో ఒడిదుడుకులకు సైతం లోనయ్యామని అన్నారు. అలాగే అప్పటి వైకాపా ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం చేసిన బాదుడే బాదుడు, ఇంటింటికి తెలుగుదేశం, జన్మభూమి, వస్తున్న మీకోసం, చంద్రబాబు నాయుడు పాదయాత్ర, నారా లోకేష్ చేపట్టిన యువగడంలో చురుకుగా పాల్గొంటూ అప్పట్లో ప్రజలలో చైతన్యాన్ని కూడా తీసుకోవచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా తెదేపాలో ఉన్నందువల్ల వచ్చిన కాంగ్రెస్ వైకాపా ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా తనపై అక్రమ కేసులు బనాయించి పలుమార్లు జైలకు కూడా వెళ్లిన సంఘటనలు లేకపోలేదని చెప్పుకొచ్చారు. వీటన్నిటితోపాటు తనకు ఆలూరు, ఆస్పరి, దేవనకొండ, చిప్పగిరి హాలహర్వి హొళగుంద మండలాలలో తెదేపా పార్టీలోనే తమ బంధు వర్గము ఉందని అలాగే అక్కడి తెదేపా పార్టీ శ్రేణులతో కార్యకర్తలతో ముఖ్య నేతలతో కూడా అనుబంధం ఉందని వారు కూడా తమ అభ్యర్థిత్వాన్ని మెచ్చుకొని ఆలూరు మార్కెట్ యార్డు పదవి కోసం తమవంతు కూడా పార్టీ పెద్దలతో మాట్లాడి, తనకు బలం చేకూరుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రజా ఉద్యమాలతో పాటు పత్రికా రంగంలో పనిచేసిన అనుభవంతో పట్టబద్రుడిగా ఉండి వెనుకబడ్డ ఆలూరు నియోజకవర్గం లోని మార్కెట్ యార్డు కు తమను గుర్తించినట్లయితే ఎంతో అభివృద్ధి చేసేందుకు తమవంతుగా కృషి చేస్తానని కావున పార్టీ పెద్దలు స్థానిక నేతలు తమ అభ్యర్థిత్వాన్ని సైతం పరిశీలించి తనకు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్గా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.తెదేపా పార్టీకి ఎంతో కృషి చేయడంతో పాటు పార్టీని నమ్ముకున్న తనకు అవకాశం కల్పించి పార్టీ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని రైతన్నల అభివృద్ధి కోసం కూడా తనకు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కేటాయించాలని ఆయన పార్టీ అధినాయకులతోపాటు జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ బాధ్యులు ఇతర ముఖ్య నేతలను కూడా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్ట బద్రులుగా ఉండే ప్రజా ఉద్యమాలు పత్రికా రంగంలో ఎంతో ఎనలేని సేవలను చేశారని ముఖ్యంగా దళిత యువతగా ఉండి తమకు అవకాశం కల్పిస్తే అన్నిట్లోనూ రాణించేలా బాధ్యతలు చేపడతారని ఇందుకు మండలంలోని పలువురు ప్రజలు సైతం నా వెంటే ఉన్నట్లు పేర్కొన్నారు.

సూర్య

గురువారం 16 జనవరి, 2025

## బాలసాహిత్యం విజ్ఞానానికి సోపానం



**ప్రొద్దుటూరు జనవరి 15 సూర్య న్యూస్** తెలుగు భాషోపాధ్యాయుడు పల్లా వెంకట రామారావు రచించిన చిట్టి చేతులు బాలల కథల పుస్తకం ఆవిష్కరణ సభ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ బాలలకథలు పిల్లలకు ప్రపంచ జ్ఞానాన్ని,మంచీ చెడువిచక్షణజ్ఞానాన్ని అందిస్తాయని, బాలలకోసం పల్లా రామారావు చేస్తున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సభాధ్యక్షులు నరాల రామారెడ్డి మాట్లాడుతూ పిల్లల కథలు పిల్లల్లో నైతిక విలువల అభివృద్ధికి,సమాజం పట్ల అవగాహనకు,మంచి నడవడికకు సోపానాలుగా నిలుస్తాయన్నారు. పుస్తక రచయిత రామారావు మాట్లాడుతూ నేటి తరం పిల్లలు బాల సాహిత్యాన్ని చదవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో పిల్లల్లో సృజనాత్మక శక్తి అలవడాలంటే కథా పఠనం ఒక్కటే మార్గమని అన్నారు.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ పిల్లలతో బాలసాహిత్యం చదివించటం ద్వారా వారిలో అనేక సుగుణాలను కల్గించవచ్చు.సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దవచ్చు. పిల్లలను చక్కటి వ్యక్తిత్వం కలవారిగా, ఆత్మస్థైర్యం, సమస్యా పరిష్కారశక్తి, విచక్షణాశక్తి కలవారిగా తీర్చిదిద్దే బాలలకథలను చెప్పడం ద్వారా, చదివించడం ద్వారా పిల్లలను మంచి సమాజాన్ని నిర్మించగల పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు.కవి ఏ.సి.దస్తగిరి మాట్లాడుతూ పిల్లలను దేశాభ్యున్నతికి అనుకూలంగా తీర్చిదిద్దడంలో బాలసాహిత్యం ప్రముఖ పాత్ర వహిస్తుందని, కథలపుస్తకాలు చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులమీద, ఉపాధ్యాయులమీద ఉందన్నారు. రచయిత కొమ్మి శెట్టి మోహన్ మాట్లాడుతూ చిట్టి చేతులు పుస్తకంలోని కథలు సరళంగా పిల్లలను ఆకర్షించే విధంగా ఉన్నాయని అన్నారు.కవి కాశీవరపు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలను చిన్నతనంనుండే బాలసాహిత్యం పట్ల ఆకర్షితులను చేయాలని, తద్వారా దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు.ఈ సభకు అధ్యక్షులుగా హంస అవార్డు గ్రహీత నరాల రామారెడ్డి వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య హాజరయ్యారు. గౌరవ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు, ఏసి దస్తగిరి, కొమ్మిశెట్టి మోహన్,జింకా సుబ్రహ్మణ్యం కాశీవరపు వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి శీను హాజరై మాట్లాడారు.తొగటవీర క్షత్రి కళ్యాణ మండప కమిటీ అధ్యక్షులు బండారు రఘురామయ్య, కార్యదర్శి పల్లా శేషయ్య, కోశాధికారి బండారు సూర్యనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని కవులు, రచయితలు, ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సకల దేవతలారా రారండి

### ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### వైభవంగా కైలాసగిరి ప్రదక్షిణ

**శ్రీకాళహస్తి జనవరి 15సూర్య న్యూస్** పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వచ్చే నెల 21 నుంచి మార్చి 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక





బ్రహ్మోత్సవాలకు రావాలంటూ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి బుధవారం సకల దేవతా గణాలు, మునులకు ఆహ్వానం పలికారు. మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్స వాలకు సకల దేవతా గణాలను ఆహ్వానించడానికి ప్రతి యేటా కనుమ పండుగ రోజున శివ పార్వతులు కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా శివ పార్వతులు కైలాసగిరి ప్రదక్షిణ చేశారు. కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా మొదట జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 7.30గంటల ప్రాంతంలో స్వామి అమ్మవార్లు ఆలయం నుంచి చప్పరంపై అధిష్టించి మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య కైలాసగిరి ప్రదక్షిణకు బయలు దేరారు. వీరిని వందలాది భక్తజనం అనుసరించారు. ఆలయం నుంచి బయట వచ్చిన స్వామి అమవార్లు రాజగోపురం గుండా తేరువీధిలోకి ప్రవేశించారు. ఆ తరువాత నెహ్రూవీధి, నగరివీధి గుండా భేరివారిమండం వద్దకు చేరుకున్నారు. భేరివారి మండపం వద్ద భేరి కులస్థులు అందజేసిన నాగవల్లిని అర్చకులు అమ్మవారికి ధరింప చేశారు. అక్కడ నుంచి స్వామి అమ్మవార్లు జయరామరావువీధి, ఎన్టీఆర్ నగర్, తెలుగుగంగ కాలనీ, తెలుగుగంగ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కైలాసగిరి కాలనీ మీదుగా దేవుని బాటలోకి ప్రవేశించారు. రాజీవ్ నగర్ మీదుగా రామాపురం రిజర్వాయరు వద్ద ఉన్న అంజూరు మండపం చేరుకున్న స్వామి అమ్మవార్లు అక్కడ కొద్దిసేపు విశ్రమించారు. అనంతరం రామాపురం, వేడాం, తుఫాను సెంటరు మీదుగా శుకబ్రహ్మాశ్రమ సమీపంలోని ఎదురు సేవా మండపానికి చేరుకున్నారు. ఎదురు సేవా మండపంలో స్వామి అమ్మవార్లు కొద్దిసేపు విశ్రమించారు. ఎదురు సేవా మండపం వద్ద స్వామి అమ్మవార్లకు ఆలయ అధికారులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అక్కడే స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎదురుసేవా మండపం వద్దకు స్వామి అమ్మవార్లు చేరిన సమయంలో స్వర్ణముఖీనదీ తీరంలో భక్తులు ఆట పాటలతో అలరించారు. ఎదురు సేవా మండపంలో కొంతసేపు విశ్రమించిన తరువాత స్వామి అమ్మవార్లు మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ప్రధాన ఆలయానికి చేరుకున్నారు. స్వామి అమ్మవార్లు ఆలయం చేరుకునే సరికి రాత్రి సుమారు 7గంటలు అయింది. కాగా కైలాసగిరి ప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్ల వెంట వెళ్లిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ అధికారులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా కైలాస గిరిప్రదక్షిణ సందర్భంగా శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మల్లన్న దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 15 సూర్య న్యూస్** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి దర్శించు కున్నారు. వీరికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చక స్వాములు ఆలయ ఈవో శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామిఅమ్మ వార్ల దర్శనానంతరము ఈఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనము పలుకగా స్వామివారి శేష వస్త్రము, తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

# ఏదీ నాటి ఆదరణ...!

### కానరాని డూడు బసవన్నలు..!...కనుమరుగవుతున్న కుల జాబితాలో గంగిరెద్దులు

### జాడలేని గంగిరెద్దుల నృత్యాలు..!... గొబ్బి ఆటలు ఆడేవారెవరు..వినిపించని హరిదాసుల గొంతు..!

**దేవనకొండ జనవరి 15సూర్య న్యూస్** : నాడు సంక్రాంతి పండుగ వచ్చిం దంటేపట్టణ,గ్రామాల్లో సందడి వాతా వరణం నెలకొనేది.ఘనంగా వేడుకల ను నిర్వహించుకునే వారు.








కోడిపందే లు, ఎడ్ల పందాలు, రంగు రంగు ముగ్గుల్లో.. గొబ్బెమ్మలు, హరి దాసులు, గంగి రెద్దులు, కొత్త అల్లుళ్లతో సంక్రాం తి పండుగ కళకళలాడేది.పట్టణ,పల్లెల్లో గాలి పటాల ఎగురవేత, ఇళ్లల్లో బాలికలు ఏర్పాటు చేసే బొమ్మల కొలువు, ఇంటి ముందు గంగి రెద్దుల నృత్యాలు ఇలా సంక్రాంతి పండుగ వేడుకగా జరిగేది. ఇదంతా ఒకప్పటి సంగతి. ఇప్పుడు సంక్రాంతి పండుగ మారిపోయింది. పండుగ రోజు తెల్లవారు జామున లేచి, తలంటి స్నానాలు చేసి, నూతన దుస్తులు ధరించి, మహిళలు పోటాపో టీగా రంగు రంగుల ముగ్గులువేసి ఇంటి పరిసరాలను ముచ్చటగా తయారు చేసుకు నేవారు. నేడు అలాంటి దృశ్యాలు కనుమరుగ వుతున్నాయి.పట్టణ వాసులు సైతం సంక్రాంతి పండుగ అనగానే పది రోజుల ముందే పల్లెకు చేరుకుని,అంతా కలసి పం డుగ సంబరాల్లో మునిగే వారు. తెల్లవారు జామునే బాలసంతలు, పకీరుల వేషాలు వంటి దృశ్యాలు ఏనాడో కనుమరుగయ్యాయి.ఇంటి ముందుకు వచ్చి వంగి వంగి దండాలు పెట్టే గంగిరెద్దు నృత్యాల జాడలేకుండా పోయాయి. ఉదయాన్నే తలపాగా చుట్టుకుని ఇంటిముందు హరిదాసులు పాడే గీతాలు మచ్చుకైనా విన్పించడం లేదు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామాల్లో నెలరోజుల నుంచే సందడి వాతా వరణం నెలకొనేది. ఇప్పటి పరిస్థితుల్లో పాఠశాలలు, కళాశాలలు, బీటెక్ కళాశాలలు నామమాత్రంగానే సంక్రాంతి వేడుక చేస్తున్నారు. ప్రజలకు ఇప్పుడు సంక్రాంతి పండుగ భారంగా మారింది. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోవడం తో ఏమీ కొనలేని పరిస్థితి ఏర్పడింది. పల్లెల్లో కరువు ఉండడంతో సంక్రాంతి పండుగను నా మ మాత్రంగా చేసుకునే పరిస్థితి ఏర్పడింది.

**రెడీమేడ్ వస్తువులపై ఆసక్తి..** నాడు సంక్రాంతి పండుగ వస్తుందంటే 20రోజుల ముందే పల్లెల్లో ఇండ్లల్లో వి విధ రకాలు పిండివంటలు చేసేవారు. కర్జికాయలు, కారాలు, లడ్లు, అత్తరాసలు వంటివి స్వ యంగా మహిళలు చేసుకునేవారు.అయితే రెడిమెడ్‌గా దొరుకుతుండడంతో పాత కాలపు వంటలకు స్వస్తిపలికి, రెడీమెడ్‌లో లభించే వస్తువులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనపరుస్తుండడంతో నాటి వంటకాలు,వాటి రుచులకు దూరమవుతున్నారు.

**గంగిరెద్దు జాడలేని గంగిరెద్దుల నృత్యాలు..** సంక్రాంతి పండుగ వచ్చిందంటే పశువులను ఎంతో అందంగా అలంకరించే సంప్రదాయం. గంగిరెద్దులను ఎంతో అందంగా అలంకరిం చి, ఇండ్ల ఎదుట మేళం వాయిస్తే వాటికి అనుగుణంగా గంగిరెద్దులు నృత్యం చేసేవి.ఈ నృత్యం ఎంతో ఆనందకరంగా ఉండేది. అయ్యగారికి దండంపెట్టు అని చెప్పగానే గంగిరెద్దు కిందికి వంగి దండంపెట్టడం వంటి వి సంక్రాంతికి ఎంతో సందడిచేసేవి. ఆ గంగి రెద్దు యజమానికి పాత వస్త్రాలు, దాన్యము ఇచ్చేవారు.కాలానుగుణంగా ఈ గంగిరెద్దుల నృత్యాలు జాడలేకుండా పోతున్నాయి.

**విన్పించని హరిదాసుల రాగం..**
సంక్రాంతి పండుగ రోజు గ్రామాల్లో హరిదా సుల హడావిడి ఉండేది. తలకు పాగా కట్టుకుని తంబురా చేతపట్టుకుని ఇంటి వద్దకు వచ్చి 'హరిలో రంగ హరి' అంటూ ఎంతో ముచ్చటగా రాగాలు తీసేవారు. నేడు హరిదాసుల రాగాలే విన్పించడంలేదు.

## సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక

**ధర్మవరం జనవరి 15 సూర్య న్యూస్** ధర్మవరం హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి19వ తేదీ వరకు మదనపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్



బాలుర హాకీ పోటీలలో పాల్గొనే సత్యసాయి జిల్లా హాకీ జట్టును హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,సత్యసాయి జిల్లా సెక్రెటరీ బంధనాథం సూర్య ప్రకాష్,హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి.వి శ్రీనివాసులు పత్రికా ముఖంగా ప్రకటించారు. జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ ఇటీవల స్థానిక క్రీడా మైదానంలో జరిగిన విషయం విదితమే

**జట్టు సభ్యులుగా :-** శబరీష్ గౌడ్ ,(కెప్టెన్) ఫజులుద్దీన్, వెంకట్ అభిషిక్త్,రితీష్, రాంచరణ్,సాదిక్ వలి,గోవర్ధన్, జశ్వంత్,నవదీప్,ఆదికేశవ,విక్కీ,పోతలయ్య, స్వామి,సచిన్, కార్తీక్,ధనూష్, రాహుల్, పునీత్ చరణ్ తేజ్,ఉన్నారు ఈ జట్టుకు కోచ్ గా హుస్సేన్,మేనేజర్ గా వెంకటేష్ నాయక్, వ్యవహరించనున్నారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి, జిల్లా జట్టును విజేతగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హాకీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్,హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టుకు హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్,పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న, డైరెక్టర్లు మారుతి, అమునుద్దీన్, కిరణ్,ఇర్షాద్, శుభాకాంక్షలు తెలియజేశారు

## కాకతీయనగర్ కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### గెలుపొందిన మహిళలకు ఎస్ఐ తిరుపతి, చెరుకుపల్లి నర్సయ్య

### నాగమణి దంపతుల బహుమతుల ప్రధానం

**మహబూబాబాద్ జనవరి 15 సూర్య న్యూస్** బయ్యారం మండలంలోని కాకతీయనగర్ కాలనీలో పండుగ సందర్భంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.



గ్రామలలో భారతీయ సంస్కృతి కి సంప్రదాయాలు కాపాడుతూ సంక్రాంతి పండుగను మహిళలకు ప్రోత్సాహించడం జరిగింది. మంగళవారం ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బయ్యారం ఎస్ఐ తిరుపతి పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుతూ,మన పిల్లలకు నేర్పించాలని , సంక్రాంతి పండుగ అందరికీ ఇష్టమైన పండుగ అని అన్నారు. పల్లేలలో ప్రతి ఇంటి ముందు రంగు రంగు రంగ వెల్లులు ఎంతో మురిపిస్తాయనిఅన్నారు. యువతులు,మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని బహుమతులను కైవసం చేసుకున్నారు.మొదటి మొదటి బహుమతి ని ఎస్ఐ తిరుపతి రూపి రెడ్డి కళ్యాణి, 5,116 రూపాయలు షీల్డు అందజేశారు,రెండవ బహుమతి చెరుకుపల్లి నర్సయ్య, నాగమణి దంపతులు మారం ప్రత్యూష కు 3016 రూపాయలు షీల్డు అందజేశారు,మూడవ బహుమతి అలుగు బెల్లి స్పందన, నాలుగవ బహుమతి చిట్టబోయిన కీర్తి ,1016 రూపాయలు బహుమతి ప్రధాతలతో అందించారు.ముగ్గులపోటీల్లో పాల్గొన్న 40 మంది మహిళలకు కన్స స్టేషన్ బహుమతులు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు ఆర్ వి ప్రసాద్, సాత్విక, సుంకరి రజని, శంకరమ్మ,విక్రం ,నంది సుశీల,,వీరన్న,మారం శ్రీను, రామకృష్ణ, కాకతీయ నగర్ యూత్ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల చెంతకే భగవంతుడు

### ఈనెల 15 నుంచి అహోబిలం పారేయటం మహోత్సవాలు

### 33 గ్రామాలు 44 రోజులపాటు పర్యతించునన్న శ్రీ జ్వాల నరసింహుడు, ప్రహల్లాద వరద స్వామి

### ముస్తాబ్ అవుతున్న గ్రామాలు, తెరుపులు...బంధుమిత్రులతో కలకలాడుతున్న పల్లెలు

**నంద్యాల జనవరి 15 సూర్య న్యూస్:** రారండోయ్ భక్తులారా నా పెళ్ళికంటూ... అహోబిలేశ్వరుడు స్వయంగా భక్తుల గు







మ్మం దగ్గరకు రావాలంటే ఎంతో అదృష్టం ఉండాలి. ఎక్కడో కొలువైన తన ఇష్ట దైవం నేరుగా గ్రామాల్లోని వాడవాడల్లో సంచరిస్తూ ఆశీర్వచనాలు అందజేయాలంటే ఎన్నో జన్మల పుణ్యం చేసుకోవాలి ఇలాంటి మహా భాగ్యం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల ప్రజలకు ఏటా దక్కుతుంది. సంక్రాంతి పర్వదినం మూడో రోజు నుంచి అహోబిలేశ్వరుడు బయలుదేరి భక్తుల మధ్యలోనే 44 రోజులు పర్యటిస్తారు. ఈనెల 15 నుంచి అహోబిలేశ్వరుడు పారువేట మహోత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం నల్లమల అడవిలో అహోబిలం క్షేత్రం కొలువై ఉంది. ఎగువ క్షేత్రం శ్రీ జ్వాల నరసింహస్వామి దిగువ క్షేత్రంలో శ్రీ ప్రహల్లాద వరద స్వామి పూజల అందుకుంటున్నారు. క్షేత్రం నిర్వహణ శశాబ్దలుగా అహోబిలం మఠం ఆధ్వర్యంలో ఉంది. కర్ణాటక రాష్ట్రం వెల్కటెలో జన్మించిన చల్లపిల్లే శ్రీనివాస్చార్యులు కాంచీపురంలో వేదాంత కాలక్షేపం చేస్తున్న సమయంలో కలలో నరసింహ స్వామి సాక్షత్కరించి అహోబిలం రావాలని తెలిపి అదృశ్యమయ్యాడు. స్వామి మాట ప్రకారం శ్రీనివాస్చార్యులు అహోబిలం చేరుకోగానే నరసింహ స్వామి వృద్ధ సన్యాసి రూపంలో దర్శనమిచ్చి అనుగ్రహించారు. సాక్షాత్తు నరసింహ స్వామి చేతుల మీదుగా సన్యాసాన్ని స్వీకరించిన శ్రీనివాస్చార్యులు ఆది వన్ శేటగోప యతింద్రమహదేశికన్ అనే సన్యాస నామాన్ని స్వీకరించి అహోబిల మఠాన్ని స్థాపించి శ్రీ అహోబిలం మొదటి పీఠాధిపతిగా వినతి చెక్కారు. ఆ సమయంలో అహోబిలేశ్వరుడు పీఠాధి పతులతో గ్రామే గ్రామే చాగత్వ పద చరణ మో.. మంగ్రోహిత్వ (గ్రామ గ్రామాలకు నన్ను వేం చింపజేసి జనాలకు మోక్షమార్గాన్ని ఉపదేశించండి) అన్నారు. స్వామి ఆజ్ఞ మేరకు ప్రథమ పీఠాధిపతి స్వామిని గ్రామ గ్రామాలకు ఊరేగింపుగా తీసుకెళ్లి పారువేట ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. సంప్రదాయం ప్రకారం ఏటా సంక్రాంతి పర్వదినం రోజు ఎక్కువ అహోబిలంలో కొలువైన శ్రీ జ్వాల నరసింహ స్వామిని దిగువ అహోబిలం తోడుకొని వచ్చి కొలగుంచుతారు. కనుమ రోజు శ్రీ ప్రహ్లాద వరద స్వామితో కలిసి కొలువుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం రాత్రి ఉత్సవమూర్తులు ఎదుట అన్నాకుతోత్సవం నిర్వహిస్తారు. అనంతరం తన వివాహ మహోత్సవం వేడుకలకు భక్తులను ఆహ్వానించేందుకు స్వాములు ఇద్దరు ప్రత్యేకంగా అలంకరించి ఒకే పల్లకిలో కొలువై బయలుదేరుతారు. ఫార్వేట మహోత్సవంలో ఒంటరిగా తలకు తలపాక మాత్రమే కట్టుకొని ఓ చేత కత్తి ధరించి వేటగాడి అలంకరణలో భక్తులకు దర్శనంవిస్తారు.

**సంప్రదాయ కలలకు జీవం:-** పారువేట 46 రోజుల పాటు 33 గ్రామాల్లో సాగుతుంది. ఆయా గ్రామాల్లో స్వామివారికి నేటికీ అర్చకులు బావినీరు మాత్రమే తెచ్చి కట్టెల పొయ్యి పైన వండిన నైవేద్యాన్ని మాత్రమే నివేదిస్తారు. ఉత్సవ పల్లకి ఏ గ్రామానికి వెళ్తే అక్కడ స్వామి ఉన్నన్ని రోజులు జానపద, పౌరాణిక నాటకాలు, హరికథలు, బుర్రకథలు ప్రదర్శిస్తారు. ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా సంప్రదాయ కలలకు ఫార్వర్డ్ ఉత్సవాలు జీవం పోస్తున్నాయి.

## హొళగుంద ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్
# విజేతగా నిలిచిన విరాట్ 11 టీం

**క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులు**

**హొళగుంద జనవరి 15 సూర్య న్యూస్:** సంక్రాంతి సెలవుల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన హొళగుంద ప్రీమియర్ లీగ్ క్రికెట్



టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ నందు మొత్తం ఆరు టీములు పాల్గొనగా విరాట్ 11 టీం విజేతగా నిలిచింది.రెండవ విజేతగా ఓ జి 11 టీం నిలిచింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేయుటకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగుయువత కార్యదర్శి వాల్మీకి సురేంద్ర, సుధాకర్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథ్,టిడిపి సీనియర్ నాయకులు కాకి సీతయ్య, యువ నాయకుడు తిక్క స్వామి, మైనార్టీ నాయకుడు ముల్లా మోయిన్, జనసేన కన్వీనర్ అశోక్, కో– కన్వీనర్ వరాల వీరేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా కార్యదర్శి వాల్మీకి సురేంద్ర మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త రాజా గౌడ్ ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి 10000 రూపాయలు, రెండవ బహుమతి 5000 రూపాయలు అందించడం జరిగిందని,భవిష్యత్తులో క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.గత మూడు రోజులుగా జరిగిన క్రికెట్ పోటీల్లో నేడు ఫైనల్ ఓ జి 11 వర్సెస్ విరాట్ 11 టీములు పోటీ పడగా మొదటిగా బ్యాటింగ్ చేసిన ఓ జి 11 10 ఓవర్లకు గాను 106 పరుగులు చేసింది. రెండవ బ్యాటింగ్కు దిగిన విరాట్ 11 6 ఓవర్లు 1 బంతులలో 112 పరుగులు చేసి విజేతగా నిలిచిందని అన్నారు. ఈ మ్యాచ్లో క్రీడాకారుడు మనోజ్ 23 బంతులలో 75 పరుగులు సాధించి,4 ఫోర్లు, 9 సిక్సులు మెరుపు ఆట కనబరచడంతో కేవలం 3 ఓవర్లు 5 బంతులు మిగిల్చి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్లు వారిస్, శీను, శాలి అమన్, సిద్దు, గౌస్, దేవరాజు,మల్లికార్జున, రౌఫ్,అబ్రార్ మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన గ్రామ ప్రజల గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు, తోటి క్రీడాకారులకు,హెచ్ఎం నజీర్ అహ్మద్,ఎస్సై బాల నరసింహులు,మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్,టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలసాహిత్యం విజ్ఞానానికి సోపానం


**ప్రొద్దుటూరు జనవరి 15 సూర్య న్యూస్** తెలుగు భాషోపాధ్యాయుడు పల్లా వెంకట రామారావు రచించిన చిట్టి చేతులు బాలల కథల పుస్తకం ఆవిష్కరణ సభ బుధవారం



సాయంత్రం ఐదు గంటలకు తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ బాలలకథలు పిల్లలకు ప్రపంచ జ్ఞానాన్ని,మంచి చెడు విచక్షణజ్ఞానాన్ని అందిస్తాయని, బాలలకోసం పల్లా రామారావు చేస్తున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సభాధ్యక్షులు నరాల రామారెడ్డి మాట్లాడుతూ పిల్లల కథలు పిల్లల్లో నైతిక విలువల అభివృద్ధికి, సమాజం పట్ల అవగాహనకు,మంచి నడవడికకు సోపానాలుగా నిలుస్తాయన్నారు. పుస్తక రచయిత రామారావు మాట్లాడుతూ నేటి తరం పిల్లలు బాల సాహిత్యాన్ని చదవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో పిల్లల్లో సృజనాత్మక శక్తి అలవడాలంటే కథా పఠనం ఒక్కటే మార్గమని అన్నారు.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ పిల్లలతో బాలసాహిత్యం చదివించటం ద్వారా వారిలో అనేక సుగుణాలను కల్గించవచ్చు.సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దవచ్చు పిల్లలను చక్కటి వ్యక్తిత్వం కలవారిగా, ఆత్మస్థైర్యం, సమస్యా పరిష్కారశక్తి, విచక్షణాశక్తి కలవారిగా తీర్చిదిద్దే బాలలకథలను చెప్పడం ద్వారా, చదివించడం ద్వారా పిల్లలను మంచి సమాజాన్ని నిర్మించగల పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు.కవి ఏ.సి.దస్తగిరి మాట్లాడుతూ పిల్లలను దేశాభ్యున్నతికి అనుకూలంగా తీర్చిదిద్దడంలో బాలసాహిత్యం ప్రముఖ పాత్ర వహిస్తుందని, కథలపుస్తకాలు చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులమీద, ఉపాధ్యాయులమీద ఉందన్నారు. రచయిత కొమ్మి శెట్టి మోహన్ మాట్లాడుతూ చిట్టి చేతులు పుస్తకంలోని కథలు సరళంగా పిల్లలను ఆకర్షించే విధంగా ఉన్నాయని అన్నారు.కవి కాశీవరపు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలను చిన్నతనంనుండే బాలసాహిత్యం పట్ల ఆకర్షితులను చేయాలని, తద్వారా దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు.ఈ సభకు అధ్యక్షులుగా హంస అవార్డు గ్రహీత నరాల రామారెడ్డి వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య హాజరయ్యారు. గౌరవ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువుల బాబు, ఏసి దస్తగిరి, కొమ్మిశెట్టి మోహన్,జింకా సుబ్రహ్మణ్యం కాశీవరపు వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి శీను హాజరై మాట్లాడారు. తొగటవీర క్షత్రి కళ్యాణ మండప కమిటీ అధ్యక్షులు బండారు రఘురామయ్య, కార్యదర్శి పల్లా శేషయ్య, కోశాధికారి బండారు సూర్యనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని కవులు, రచయితలు, ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో అంబరాన్ని అంటిన
# సంక్రాంతి సంబరాలు

**తాళ్ళపూడి జనవరి 15 సూర్య న్యూస్ :** మండలం లో అన్నదేవరపేటలో సంక్రాంతి సంబరాలు అంటాయి పండుగ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జి. వి.



మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు సంక్రాంతి అంటే కోడి పందాలే కాదు, అప్పటి సాంస్కృతి సాంప్రదాయాలు పాటించటం కూడా సంక్రాంతి లో భాగమే అంటూ తాళ్లపూడి మండలం అన్నదేవరపేటలో టీడీపీ నాయకులు కొత్త ధనానికి శ్రీకారం చుట్టారు అప్పటి రోజులు గుర్తు కొచ్చేలా ఓ ఇల్లు, ఇంటి ముందు పది మంది కూర్చోవటం, రైతులకు గుర్తుగా ఎడ్ల బండి ఏర్పటు చేశారు ఆ ప్రాంతానికి వచ్చిన ప్రతి వాళ్ళు ఈ రెంటి వద్ద ఫోటోలు దిగి సందడి చేసారు టీడీపీ నాయకులు,పారిశ్రామిక వేత్త జి. వి ఆద్వర్యం లో యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, గణపతి తదితరులు సంక్రాంతి సంభరాలు చేపట్టారు జీ. వి మాట్లాడుతూ దూర ప్రాంతం యు. ఎస్, ఆస్ట్రేలియా లో ఉంటున్న ప్రవాసాంధ్రులు వచ్చి వేడుకల్లో పాల్గొన్నారన్నారు తాళ్లపూడి వచ్చిన వారు కొద్దీ సేపు పందెం కోళ్ల ను పట్టుకుని ఆనందం పొందారు అలాగే ఇతర ప్రాంతాల్లో వుండే వారు స్వంత గ్రామానికి వచ్చి జి. వి. చేసిన ఏర్పాట్లకు ఆనందన్ని వ్యక్తం చేశారు.

# ఐక్యత కోసమే ఆటలు పోటీలు

**సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ**

**జగ్గయ్యపేట జనవరి15 సూర్య న్యూస్ :** షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఈ ఆటల పోటీలు గ్రామం ఐక్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయని ఎన్టీఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ అన్నారు.మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజనమైత్రికి బాటలు' అనే నినాదంతో నిర్వహించిన గ్రామస్థాయి ఆటల పోటీల్లో క్రికెట్, కబాడ్డి, షటిల్, క్యారమ్స్, చెస్, వ్యాసరచన, మోకు లాగుట, ముగ్గులు, సైకిల్ స్లో తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం రాత్రి బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం ఏస్ ప్రణయ్ తేజ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివి కృష్ణ, ఇతర ప్రజాసంఘాల నాయకులు, చిల్లకల్లు ఏఎస్ఐ హనుమయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డివి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా ఇటువంటి ఆటలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఇటువంటి ఆటల వలన గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ఆ సమస్యను పరిష్కరించుటకు వీలవుతుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రజాసంఘాలు, అన్ని పార్టీలు, అన్ని కులాలు, అన్ని మతాలు ఐక్యతతో ఉండి ఎంతో




పోరాటం చేసి కోవిడ్ లో సైతం వందలాదిమంది జగ్గయ్యపేట పట్టణంలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం గొప్ప విషయమని ఆ పోరాటంతోనే గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ తొలగించడం జరిగిందన్నారు. ఈ గ్రామం మత సామరస్యానికి నిలయంగా ఉందని ప్రస్తుతం మతం అనేది ఇంటి లోపలని,మతం అనేది వారి వ్యక్తిగతం బయట మనమందరం భారతీయులమని అన్నారు.నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా కోడిపందాలు నిర్వహించటం దారుణం అన్నారు. ఇటువంటి సంస్కృతి యువతను పక్కదారి పట్టించడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వాలు మారిన ఇటువంటి సంస్కృతి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా రవికుమార్, షేక్ బడే మియా, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కోట రవికుమార్, కె శ్రీనివాసరావు, కాకనబోయిన లింగారావు, దంతాల రాజేశ్వరి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు:** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 147 మంది మహిళలు ముగ్గులు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో మొదటి బహుమతి ఐ శ్రీదేవి, రెండోవ బహుమతి గంజి దివ్య, మూడో బహుమతి దేవరశెట్టి మధు శ్రీ గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతులను బుధవారం రాత్రి ప్రజాసంఘాల నాయకుల చేతుల మీదగా అందజేశారు.

# శివయ్య సేవలో సినీ హీరో కృష్ణ సాయి

**శ్రీకాళహస్తి జనవరి 15సూర్య న్యూస్** శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరయ శివుని బుధవారం తెలుగు సినీ కథానాయకుడు కృష్ణ సాయి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన



ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం బయట కృష్ణ సాయి మాట్లాడారు. తాను కథానాయకుడుగా ఇటీవల విడుదలైన జ్యూయల్ థీఫ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఇందుకు ఆయన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. విభిన్న కథాంశంతో ఉన్న ఒక క్రైమ్ సినిమాలో త్వరలోనే తాను నటించనున్నట్లు ఈ సందర్భంగా కృష్ణసాయి తెలిపారు. ఇక తన కృష్ణసాయి ఇంటర్నరేషనల్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. తన సినిమాలు విజయవంతం కావాలని శ్రీకాళహస్తీశ్వరస్వామిని వేడుకున్నట్లు కృష్ణసాయి తెలిపారు.

## సర్వం కోల్పోయిన గిరిజనులను ప్రభుత్వం
# ఆదుకోవాలి- సిఐటియు

**శ్రీశైలం జనవరి 15 సూర్య న్యూస్** భోగి పర్వదినం రోజున శిఖరం వద్ద అగ్ని ప్రమాదంలో కాలిపోయినా గుడిసెల గిరిజన కుటుంబాలను బుధవారం రోజున పరమర్శించిన



సిఐటియు, సిపిఎం పార్టీ నాయకులు బోగిపండగ రోజు ప్రమాదవశాత్తు రెండు గుడిశలు కాలిపోయి సర్వం కోల్పోవడం జరిగింది. ఈ సందర్భంగా బదితులకు సిఐటియు జిల్లా నాయకులు మునిపాటి. చిన్న మారెన్న, సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు మాట్లాడినారు. అనంతరం వారు మట్లాడుతూ మాకు చేతనైన సహాయం చేస్తున్నాం అయిన విరుచాల నష్ట పోయారు వస్తువు చేతికిరాకుండ కాలిపోయాయి వస్తువులు,సామన్లు,బట్టలు, 20 వేల రూపాయలు మంటలో కాలిబుడిదైపోయినవి ఇంకా వీరికి టారిపాలు వండుకోవాడనికివంటసాన్లు కావాలి తక్షణమే ప్రభుత్వం వీరికి కావలసిన అందిచి అదుకోవాలన్నారు. అలాగే ఫారెస్ట్ అదికారులు వారు గుడిసెలులకు కావలసిన ఇంటి సామగ్రి కి అడవిలో తేచ్చుకోనుటకు అనుమతులు ఇవ్వాలని అన్నారు. తరువాత నష్టపోయిన కుటుంబ యజమానికి యాజమానురాలికి వారి పిల్లలకు నూతన వస్త్రాలు అందించి నిత్యావసర సరుకులు,బియ్యం,కూరగాయలు, అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ శాఖ కార్యదర్శి యం.మల్లికార్జున, పి.పోలయ్య, సిఐటియు. హమలి వర్క్ ర్స్. యస్.శ్రీనివాసులు,యస్.మౌలాలి, డి.మురలి, మోహన్, బాషా పాల్గొన్నారు.

## 30 వేల సభ్యత్వాలను విజయవంతంగా పూర్తి చేసిన
# వైకుంఠం శివ ప్రసాద్ మరియు జ్యోతి దంపతులు

**ఆలూరు (రూరల్) జనవరి 15 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆలూరు మండలంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ల సారథ్యంలో 30 వేల సభ్యత్వ నమోదును విజయవంతంగా చేసినట్లు వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు విప్లవాత్మకమైన ఉద్యమంగా కొనసాగి నేడు దిగ్విజయంగా కోటి




సభ్యత్వాలను నమోదు చేసుకొని కోటి మంది హృదయాల పటిష్ట కుటుంబం గా ఏర్పడిందని వారు అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కూడా తెదేపా సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర మహిళా నాయకురాలు అభివృద్ధి సాధకురాలిగా పనిచేస్తూ వైకుంఠం జ్యోతి మరియు వైకుంఠం శివప్రసాద్ సంయుక్త సారథ్యంలో అత్యల్ప సమయంలోనే అత్యధికంగా 30 వేలకు పైగా సభ్యత్వాలు చేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తమవంతుగా కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో తమ ఒక్క పిలుపుతో ఎంతోమంది ప్రజలు కార్యకర్తలు తమతో పాటుగా పనిచేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంగా భావించి విజయవంతంగా సభ్యత్వ నమోదును చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. అంతేకాకుండా సభ్యత్వ నమోదు లోనే కాకుండా పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను ప్రజలలో తీసుకో వెళ్లేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రానున్న కాలంలో కూడా పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసే అత్యుత్తమ మన్ననలు పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహానంది దేవస్థానం గోశాలలో
# గోవులకు ప్రత్యేక పూజలు

**గోపూజ సకల దేవతారాధనతో సమానం**

**వేద పండితులు రవి శంకర్ శర్మ అవధాని**






**మహానంది ..జనవరి 15 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా మహానంది దేవస్థానం గోశాలలో ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణార్థమై గోవులకు ఆవాహనాది ఉపచారములు, శృంగ పూజ,అథాంగ పూజలను వైభవంగా నిర్వహించారు.గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని అన్నారు.కనుమ సందర్భంగా ఆలయంలోని గోశాలలో బుదవారం గోపూజ నిర్వహించారు.గోమాత హిందూ ధర్మ ప్రతీక అని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ శశిధర్ రెడ్డి, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి

**చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జి:కొట్టే శివకుమార్**

**కీర్తిశేషులు మాజీ జడ్పీ చైర్మన్ సిద్దిరామిరెడ్డి క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు**

**వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి సేవలు మరువలేనివి...!...విజేతలకు బహుమతులు ప్రదానం**

**చిన్నగొట్టిగల్లు జనవరి15 సూర్యన్యూస్ :** యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండేలా రాణించాలని చిన్నగొట్టిగల్లు క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో ఎంతో ప్రతిభ ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతోమంది దేశవ్యాప్తంగా క్రీడాకారులుగా గుర్తింపు పొందారన్నారు.చిన్న గొట్టిగల్లు కీర్తిశేషులు వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి క్రీడా మైదానంలో గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు జరిగుతున్నాయాన్నారు. క్రీడల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఆట పోటీలల్లో పాల్గొన్న యువకులకు మంచి శరీర దారుఢ్యం తో పాటు మానసికొల్లాశాన్ని కలిగిస్తాయన్నారు.కూటమి ప్రభుత్వం క్రీడాభివృద్ధికి క్రీడాకారులైన ఎంతగానో ప్రోత్సహం అందిస్తుందన్నారు.ఈ క్రీడా మైదానంలో




వారం రోజులుగా క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. అనేకటీములు పాల్గొన్నాయన్నారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా ఫైనల్స్ జరిగాయని ఈ పోటీల్లో రాయల్ రేంజర్స్ ప్రథమ స్థానం, సూపర్ స్ట్రైకర్స్ రెండో స్థానం సాధించాయన్నారు. విజేతలకు కప్పును అందజేశారు. క్రీడాకారులకు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. అంతేకాకుండ. కీర్తిశేషులు వలస రెడ్డి సిద్ధామి రెడ్డి జ్ఞాపకార్థంతో సహ సహకారాలు అందించడంతో గ్రామ ప్రజలు మరియ గ్రామీణ యువకులు ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పండగకు ఊరెళ్తూ డోర్‌పై...
# ఇంటి యజమాని నోట్.. నెట్టింట్లో వైరల్!

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 15సూర్య న్యూస్** మేము సంక్రాంతికి ఊరికి పోతున్నాం..డబ్బు, నగలూ తీసుకుని వెళ్తున్నాం. మా ఇంటికి రాకండి.– ఇట్లు మీ



శ్రేయోభిలాషి" అంటూ పేపర్‌పై రాసి ఓ ఇంటి యజమాని డోర్‌కు అంటించి మరీ వెళ్లాడు. ఈ దృశ్యం సోషల్ మీడియా కంట పడగా.. వైరల్‌గా మారింది. సహజంగా పండగల వేళ నగరాల నుంచి సొంతూళ్లకు పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్తుంటారు. ఇదే అదనుగా భావించి దొంగలు రెచ్చిపోతుంటారు. ఇలాంటి దొంగలకే షాక్ ఇస్తూ ఓ ఇంటి యజమాని ఈ రకంగా సందేశం పెట్టడం అందరినీ ఆకర్షించింది. ఈయనెవరో దొంగలకే లెటర్ రాశారంటూ.. పలువురు కామెంట్లు పెడుతున్నారు.

## శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాల గోడపత్రికలు విడుదల చేసిన
# ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్

**హొళగుంద జనవరి 15సూర్య న్యూస్:** మండల కేంద్రం హొళగుందలో కొండ గుహలలో స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు



సంబంధించిన గోడపత్రికలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త,మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు వారం రోజులపాటు జరుగు నున్నాయని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన కంకణాధారణము, 5న నంది ఉత్సవము, 6న గజోత్సవము, 7న మహారథోత్సవము, 8న లంకాదహనము, 9న వసంతోత్సవ కార్యక్రమాలతో రథోత్సవ ఉత్సవములు ముగియనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ గౌడ, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, సిద్దార్థ గౌడ, ఊళురు కాడ సిద్ధప్ప, అమరేశప్ప, మురళీధర్, వేద పండితులు రేణుకారాద్యా, కోట్రేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమ
# పోస్టర్స్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ టౌన్ జనవరి 15 సూర్య న్యూస్** మిర్యాలగూడ పరిధిలోని అమనగళ్ళు శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల





లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్నమన ఊరు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమ పోస్టర్స్ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన సొంత నిధులు వెచ్చించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. తన తల్లి మరణంతో ఆగిపోయిన ఈశ్వర్ బంధం కార్యక్రమాన్ని మహా శివరాత్రి పర్వదినం నుండి తిరిగిమొదలుపెడతాననిప్రకటించారు. గ్రామాలలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు పార్టీ కోసంఐక్యమత్యంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ 13 నెలల కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పరిస్థితులను తాను అవగాహన చేసుకున్నానన్నారు. ఆయా గ్రామంలోని నాయకులు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల వివరాలను తయారు చేయాలన్నారు. అభివృద్ధిలో రాష్ట్రానికే మిర్యాలగూడను దిక్సూచిగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తనతో కలిసి పని చేయాలని కోరారు. సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని,పది కాలాలపాటు గుర్తుండిపోయే అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్‌ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా పరుగు పందెం పోటీలు

**రుద్రవరం జనవరి 15 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు



గ్రామాలలో ఉన్న దేవాలయాలలో కొలువైన దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పారవేటను ఉత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రం రుద్రవరంలో భాస్కర నందీశ్వర, సత్యనారాయణ స్వామి ఉత్సవ మూర్తులను ఊరేగింపు చేశారు. పారవేట సందర్భంగా పరుగు పందెం పోటీలు నిర్వహించి గెలుపొందిని యువకులకు బహుమతులు అందజేశారు.

# పండుగ రోజు హమాలీ వర్కర్లకు ఆపన్న హస్తం అందించిన సోసైటీ చైర్మన్

## ప్రమాదవశాత్తు గాయాలపాలైన ఇద్దరికి 10 వేల ఆర్థిక సాయం:మూల మధుకర్ రెడ్డి

**మహబూబాబాద్ జనవరి 15 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని లక్ష్మినరసింహపురం గ్రామానికి చెందిన పోట్ల యాకయ్య కు హమాలీ పనులలో భాగంగా యూరియా బస్తా ఎత్తుకొస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి చెయ్యి విరగడం అలాగే బయ్యారం గ్రామానికి చెందిన యువకుడు కారం రాము కొనుగోలు కేంద్రంలో కూలీ పని చేస్తుండగా విద్యుత్ షాక్ గురై వారి జీవనం ప్రశ్నార్థకంగా మారిందన్న విషయం తెలుసుకున్న బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మానవత దృక్పథంతో స్పందించి సంక్రాంతి పండగ రోజు ప్రమాదవశాత్తు గాయపడ్డ వర్కర్లను పరామర్శించి వారి జీవన స్థితిగతులను తెలుసుకొని వారికీ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం పొట్టకూటి కోసం ఏదో ఒక పని చేసుకుని బతికే హమాలీ వర్కర్లకు అనుకోని ప్రమాదాలు సంభవించి ఒకరి చెయ్యి విరగడం, మరొకరికి విద్యుత్ షాక్ తగలడం చాలా బాధాకరమైన విషయమని వారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి





ప్రమాదాల గురి కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకుని ఆయన కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి సహకార సంఘం అన్నివేళల అందుబాటులో ఉండి వారి కుటుంబాలకు అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అని వారికి కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ డైరెక్టర్లు గాడుదుల కేతమల్లు నాయకులు చెరుకుపల్లి నాగమణి నరసయ్య,నాయకులు వీరభద్రం, గాయపడ్డ వారి కుటుంబ సభ్యులు అలాగే గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన మండల అధ్యక్షులు గా నూపా రమేష్



**చర్ల జనవరి 15సూర్య న్యూస్** మండల బీజేపీ నూతన అధ్యక్షులు గా నూపా రమేష్ ను బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. నూపా రమేష్ మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యత ను మరియు పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీ ని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తూ నా కార్యవర్గం ని బలపర్చి ముందుకు తీసుకు వెళ్తానని నాకు పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు మరియు సహాయ సహకారాలు అందించిన నా కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మహానంది జనవరి 15 సూర్య న్యూస్ :** మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా కార్యనిర్వాహణాధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వ



ర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఉదయం కనుమ సందర్భంగా గోశాల నందు గోవు లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానం దిశ్వర స్వామి కి పారువేట కార్యక్రమం నిర్వహించారు. పరుగు పందెం నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన చిన్నారులకు కానుకలను అందజేశారు. అనంతరం కళాకారుల చేసిన పలు సాంస్కృతిక ఏర్పాటు చేశారు, కార్యక్రమాలను భక్తులు తిలకిం చారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన కోలాటం మరియు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సంక్రాంతి సంబరాల్లో



భాగంగా స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. మండల కేంద్రం తిమ్మాపురంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో పార్వేట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరుగు పందెం నిర్వహించారు ఇందులో సంపంగి బాలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ మధు, ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని, శశిధర్ రెడ్డి , తిమ్మాపురం పులిమేర రెడ్డి జయశంకర్ రెడ్డి, మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న దుత్తలూరు మండల
# టీడీపీ పార్టీ అధ్యక్షులు పేలపూడి వెంకటరత్నం

**దుత్తలూరు జనవరి 15 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం దుత్తలూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేలపూడి వెంకటరత్నం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.



## దళిత ఉద్యమ నేత చిన్నహేట శేషగిరికే మార్కెట్ యార్డు
# చైర్మన్ పదవిని కేటాయించాలి

**- హెబ్బటం గ్రామ తెదేపా దళిత నాయకులు**

**హొలగుంద జనవరి 15 సూర్య న్యూస్:** మండలం లోనే హొళగుంద గ్రామానికి చెందిన దళిత ఉద్యమ నేత చిన్నహేట శేషగిరికే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని



కేటాయించాలని మండలంలోని హెబ్బటం గ్రామ తెదేపా యువ నాయకులు చిన్న నాగయ్య ,యూనిట్ ఇన్చార్జ్ సవరప్ప, మాల మహానాడు మాజీ మండల అధ్యక్షుడు బి.మల్లికార్జున, బూత్ ఇంచార్జ్ గోపాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోనే రాజీలేని సేవలతో దళితులలో చైతన్యాన్ని తీసుకువచ్చి ఎన్నడూ ఏ పదవిని ఆశించకుండా గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ విజయానికి ధన లేని సేవ చేస్తూ మంత్రాలయం బనగానపల్లె లాంటి నియోజకవర్గాలలో తెదేపా పార్టీ తరపున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించి తన వంతు కార్యదక్షతను నిరూపించుకున్న చిన్నహేట శేషగిరి కి ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు మార్కెట్ యార్డుకు చైర్మన్ పదవిని కట్టబెడితే మరింత అభివృద్ధి తీసుకో రావటానికి వీలుంటుందని వారు అన్నారు. అంతేకాకుండా కోలగుంద మండలానికి ఇప్పటిదాకా ఎలాంటి సముచిత స్థానం పార్టీ కల్పించలేదని ఇప్పటికైనా తెలుగుదేశం అధిష్టానం తప్పకుండా రాజకీయ అనుభవంతో పాటు, దళితులతో పాటు అన్ని సామాజిక వర్గాలను కలుపుకో పోయే మనస్తత్వం కలిగిన చిన్నహ్యాట శేషగిరి కి ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కృష్ణ షేక్షావలి శేఖర్ గాదిలింగ రంగప్ప వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం రామలింగేశ్వరుడి రథోత్సవం

## భక్తులతో కిక్కిరిసిన రాంపురం క్షేత్రం

**మంత్రాలయం జనవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర



స్వామి మహా రథోత్సవం రమణీయంగా సాగింది. ఆలయ ధర్మకర్తలు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి నేతృత్వంలో వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ముందుగా ఉత్సవమూర్తి రామలింగేశ్వరుడికి గ్రామోత్సవం నిర్వహించి ధర్మకర్తల ఇంటి వరకు కడు వైభవంగా ఉత్సవమూర్తి ని ఉరేగించారు. అక్కడ స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి పల్లకిలో ఆలయం వరకు ఊరేగింపు గా తీసుకుని వచ్చారు. అనంతరం అర్చకులు వేదపఠనాలు గావిస్తూ మహా రథం పై కొలువుంచి యాత్ర కు అంకురార్పణ పలికారు. శివనామస్మరణ పఠిస్తూ భక్తులు రథం గొలుసులను చేతబూని రథాన్ని ముందుకు లాగారు. ఆలయం నుంచి 100 మీటర్లు మేర రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. వేలాదిగా భక్తులు కర్ణాటక, తెలుగు రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో రాంపురం క్షేత్రం రద్దీగా గా మారింది. జాతర లో చేపట్టిన



సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆదోని,



పత్తికొండ, ఆలూరు,గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గం లోని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి అన్న గారికి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్న గారి కి, వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్న గారికి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు.



**హాజరైన ప్రముఖులు:** శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంను పురస్కరించుకుని రథోత్సవ కార్యక్రమానికి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు వై. సీతారామిరెడ్డి, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ. మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, ఎమ్మెల్యే లు వై. బాలనాగిరెడ్డి, విరుపా క్షి, మాజీ ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి, జిల్లా నాయకులు వై. ప్రదీప్ రెడ్డి, వై. మనోజ్ రెడ్డి, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి తో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**70 మందితో బందోబస్తు :** శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ సందర్భంగా కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ లు విజయ్ కుమార్, చంద్రమోహన్, నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 70 మంది సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అంగరంగ వైభవంగా సంక్రాంతి
# బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 15 సూర్య న్యూస్** మకర సంక్రాంతి పుణ్యకాలాన్ని పురస్కరించుకొని పంచాహిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి



బ్రహ్మోత్సవాలు ఐదవ రోజైన బుధవారం శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజా దికాలు జరిపించబడ్డాయి. అనంతరము లోక కల్యాణం, చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్ర పారాయణ చేయడం జరిగింది. తదుపరి మండపారాధనలు పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారం జరిపించబడ్డాయి.

**రావణ వాహన సేవ:–** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహింపబడే వాహన సేవలలో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లను రావణా వాహన సేవ జరిపించబడింది. ఈ సేవలో స్వామి అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను అక్రమహాదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేపు జయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తర్వాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడింది. గ్రామోత్సవంలో జానపద వివిధ కళా రూపాల ప్రదర్శన కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామిని...
# దర్శించుకున్న జిల్లా ప్రముఖులు

**కర్నూలు బ్యూరో జనవరి 15 సూర్య న్యూస్:** జిల్లా లోని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు కొంగుబంగారంగా నిలిచిన శ్రీ నీలకంఠేశ్వరుని రథోత్సవం సందర్భంగా



ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు జిల్లాలోని పలువురు ప్రముఖులు, నేతలు ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుని రథోత్సవం వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామి రథోత్సవంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, మంత్రాలయం తెదేపా ఇంఛార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, పార్టీ నవ యువ నాయకులు ఎన్ రాకేశ్ రెడ్డి ఎన్ రాజారెడ్డి మరియు పలువురు ప్రముఖులు నీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని కనుల విందుగా తిలకించారు. అనంతరం నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో సర్వేజనా సుఖినోభవంతు అంటూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా సురక్షంగా సంక్షేమంగా ఉండాలని ప్రత్యేకంగా పూజలు జరిపారు. అనంతరం రథోత్సవ వేడుకలలో పాల్గొని కార్యకర్తలకు ప్రజలకు నూతన ఉత్సాహాన్ని కలిగించారు.

## 15 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన
# సి.సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల /బుక్కరాయసముద్రం జనవరి 15సూర్య న్యూస్** మండలంలోని రేకులకుంట గ్రామంలో 5 లక్షలు మరియు బొమ్మలాటపల్లి గ్రామాల్లో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్ల ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతల రోడ్డులతో ప్రజలను ఇబ్బందులు పద్దారని. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



చేయూతతో రాష్ట్రంలో ఐదు నెలల కాలంలోనే వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి, సి.సి రోడ్లు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండలంలో 3.40 కోట్ల రూపాయలు వెచ్చించి సీ.సీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసి,గ్రామాలు అభివృద్ధి చెందకుండా చేస్తే,కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలో సీ.సీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బుక్కరాయసముద్రం మండలంలో 39 గోకులం షెడ్లు మంజూరు చేయడం ద్వారా రైతన్నకు తోడుగా కూటమి ప్రభుత్వం నిలిచిందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని తిలకించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో గోవులకు ఎంపీ మహేష్ కుమార్ పూజలు

**ఏలూరు జనవరి 15 సూర్య న్యూస్ :**



ఏలూరు ఆర్ఆర్ పేటలోని గోశాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం సందర్శించారు. కనుమ పండుగ సందర్భంగా గోశాలలోని గోవులకు ఎంపీ మహేష్ కుమార్ పూజలు నిర్వహించారు. గోశాల సందర్శనకు విచ్చేసిన ఎంపీ మహేష్ కుమార్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ అంటేనే సంస్కృతి, సాంప్రదాయాల



మేళవింపని ఎంపీ తెలిపారు. హిందూ సాంప్రదాయంలో కనుమ పండుగ రోజు గోవులను పూజించడం ఆనవాయితీగా వస్తుంది ఎంపీ పేర్కొన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం గోకులం పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గడిచిన



ఆరు నెలల కాలంలో ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతునట్లు ఎంపీ స్పష్టం చేశారు. సిద్ధం చేసుకున్న ప్రణాళికల ప్రకారం రానున్న రోజుల్లో ఏలూరు పార్లమెంట్ సమగ్ర అభివృద్ధికి దృష్టి సారించినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

## నేడు బ్రాహ్మణపల్లిలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాయకుల
# ఆత్మీయ సమావేశం

**ఉదయగిరి జనవరి 15 సూర్య న్యూస్** నేడు బ్రాహ్మణపల్లిలో జరగనున్న వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ సమావేశంలో ప్రియతమ నాయకులు ఉదయగిరి



నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువ నాయకులు మేకపాటి అభినయ్ రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లోని మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారి స్వగృహము నందు ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 8 మండలాల, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మేకపాటి కుటుంబ అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారి కార్యాలయం ఉదయగిరి నియోజకవర్గం సమాచారం అందించడం జరిగింది.

# హోరాహోరీగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**రుద్రవరం జనవరి 15 సూర్య న్యూస్** మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో హోరాహోరీగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని చెన్నకేశవ,




ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో దాదాపు 30 జట్లు పాల్గొన్నాయి. మొదటి పోటీని బోయిలకుంట్ల, పోన్నాపురం జట్ల మధ్య ప్రారంభమైంది. ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోటీలకు హాజరైన క్రీడాకారులకు నిర్వాహకులు భోజన వసతి కల్పించారు. పోటీలలో గెలుపొందిన మొదటి విజేతలకు రూ 15000, రెండవ విజేతకు రూ10000, మూడవ విజేతకు 5000, నాలుగో విజేతకు 3000 నగదు బహుమతులను నిర్వాహకులు అందజేస్తారు.

## చిన్న కంబలూరు లో
# సంక్రాంతి పారువేట ఉత్సవం

సంక్రాంతి పండుగ సందర్భంగా పూజలు చేస్తున్న చైర్మన్ భాస్కర్ రెడ్డి

**రుద్రవరం జనవరి 15 సూర్య న్యూస్** మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో చెన్నకేశవ, ఆంజనేయస్వామిల సంక్రాంతి పండుగ సందర్భంగా పారు వేట ఉత్సవాన్ని



ఘనంగా నిర్వాహకులు నిర్వహించారు. బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంజనేయ, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ జంగా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, పెద్ద పుల్లారెడ్డి అధ్యక్షతన కమిటీ నిర్వాహకులు స్వామివారి పల్లకీనీనీ మేళా తాళాల మధ్య గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. పారువేట సందర్భంగా గ్రామస్తులకు పరుగు పందాన్ని నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం జరిగిందని కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణ, శీను, చాకలి నాగయ్య తదితరులు తెలిపారు.

# ఘనంగా పవనన్న సంక్రాంతి సంబరాలు

**సి.బెళగల్ జనవరి 15 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కనుమ సందర్భంగా సి.బెళగల్ మండలంలో ముగ్గుల పోటీలను



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్, అతని సతీమణి సరిత రెడ్డి పాల్గొన్నారు. వారికి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని ప్రజలు ముగ్గుల పోటీలలో పాల్గొని అందమైన ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 10016 రూపాయలు . రెండవ బహుమతి 5016 రూపాయలు మూడవ బహుమతిగా 3016 రూపాయలు బహుమతిగా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మండల జనసేన నాయకులు ఫారుక్ భాష, కొత్తకోట మహబూబ్ బాషా , సి.బెళగల్ మండల నాయకులు దస్తగిరి, వెల్డింగ్ అహ్మద్ భాష, పోలకల యువరాజు తదితరులు పాల్గొని ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మన రక్తదానం మరొకరి ప్రాణదానం

రజనీ ట్రస్ట్ ఖాదర్ బాషా

**ధర్మవరం జనవరి 15సూర్య న్యూస్** నియోజవర్గం లోని బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రిలో పుట్టపర్తికి చెందిన నాయక్ అనే చిన్నారి తల సేమియా తో బాధపడుతూ రక్తం తక్కువ ఉందని సోషల్ మీడియా ద్వారా రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు ఖాదర్ బాషా కి తెలిసిన వెంటనే స్పందించి ఆర్డిటి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి తన బి పాజిటివ్ రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాదర్ భాష మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు స్పందించి ఒక ప్రాణం



కాపాడడం చాలా సంతోషకర విషయం ఇకపైను కూడా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు అనే కార్యక్రమాన్ని చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఈ యొక్క కార్యక్రమంలో ఖాదర్ భాషా, జయప్రకాష్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన యాడికి
# తెలుగుదేశం నాయకులు

**యాడికి జనవరి 15 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్ తన స్వగ్రామమైన చల్లవారిపల్లెకు విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.





## మాజీ ఆర్మీ హవాల్దార్ దౌలత్ ఖాన్ మృతికి...
# కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

**నంద్యాల జనవరి 15సూర్య న్యూస్** పట్టణంలోని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ కార్యాలయం లో గాలి రవిరాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ఆరవ వార్డు నందు నివాసం ఉంటున్న మాజీ సైనికులు దౌలత్ ఖాన్ తన ఇంటి పన్ను మినహాయింపు విషయంలో మున్సిపాలిటీ నందు అర్జీ ఇవ్వడం జరిగిందని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అర్జీ పై చర్చించి అప్రూవ్ ఇవ్వడం కూడా జరిగిన ఈ అప్రూవ్ డాక్యుమెంట్ను



ఇవ్వకుండా అధికారులు మున్సిపాలిటీ చుట్టూ తిప్పుకోవడం తో దౌలత్ ఖాన్ మున్సిపాలిటీ కార్యాలయం వెళ్లి తమ టాక్స్ మినహాయింపు డాక్యుమెంట్ను అధికారులను అడగగా వారు తిరస్కరించడం తో ఆ విషయం తట్టుకోలేక రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందారు. దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని మరియు వారి కుటుంబానికి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం తో పాటు తన ఇంటికి రావాల్సిన డాక్యుమెంట్లను వెంటనే వారికి అందించవలసిందిగా వారు కోరారు. నంద్యాల మునిసిపల్ కార్యాలయం లో ఏ చిన్న పని చెయ్యాలన చేయి తడవకుండా పని చేయడం లేదు ఇలాంటి విషయాలలో నాయకులు అధికారులు పెద్దవాళ్ళను వదిలిపెట్టి చిన్న వారిపై వెటు వేసి చేతులు దులుపుకోవడం ఆనవాయతీగా సాప్రధాయంగా చేస్తున్నారే తప్ప తప్పు చేసిన వారిని వెనుకేసుక రావడం వల్ల మునిసిపల్ కార్యాలయం లో అవినీతి ఎక్కువైందని దీనిపై సమగ్ర విచారణ జరిపి అలాంటి వారిని శాశ్వతంగా విధులనుండి తొలగించడం వలన అక్కడ వుండే మిగతావారికి గుణపాఠం లా ఉంటుందని వారు పై అధికారులను కోరారు.

# ఘనంగా సంక్రాంతి, కనుమ సంబరాలు

**మడకశిర :** మడకశిర ప్రాంతంలో సంక్రాంతి కనుమ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు



ఉంచి పూజలు చేశారు. బుధవారం కనుమ పండుగ సందర్భంగా రైతులు పాడి పశువులకు స్నానం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటా లను ఎగురవేసి ఆనందోత్సవాలతో మునిగారు. పట్టణంలోని చంద్రమౌళీశ్వర దేవాలయం, షిరిడి సాయిబాబా, కన్యకా పరమేశ్వరి, మెట్టబండ ఆంజనేయస్వామి, కళ్ళు మరి వీరకేత్తమ్మ, భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జిల్లడ కుంట, చందకచర్ల ఆంజనేయస్వామి మెలవాయి చౌడేశ్వరి, కనుమ మారమ్మ, తదితర దేవాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు పశువులను చక్కగా అలంకరించిన ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. పలుచోట్లహరిదాసుల గీతాలు పల్లె తల్లిని పూల కింపజేశాయి. కనుమ పండుగ సందర్భంగా రైతులు పశువుల తోకకు పసుపు కుంకుమలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల పొంగలి పశువుల పొంగలి అంటూ పొలాలలో దేవతలకు నైవేద్యం పెట్టి కొంత పశువులకు పెట్టి మిగిలిన దానిని పంట పొలాల్లో చెల్లి మొక్కుబడులు చెల్లించుకున్నారు. సంక్రాంతి సంబరాలు తెలుగు దినానికి పల్లె సంస్కృతికి అద్దం పట్టాయి. పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయం, చంద్రమౌడేశ్వర దేవాలయం కనుమ పండుగ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా మంత్రి సవిత జన్మదిన వేడుకలు

**అడుగడుగునా జననీరాజనం,గజమాలతో ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు**

**పెనుకొండ :** పెనుకొండ నియోజకవర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత జన్మదిన వేడుకలు కూటమి పార్టీ శ్రేణులు



అంగరంగ వైభవంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా మంత్రి సవితకు పూలమాలలు వేసి శాలవాలతో సన్మానించారు, అదేవిధంగా హిందూపురంలోని సత్యసాయి సేవా సదన్ అనాధ ఆశ్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి తన జన్మదిన



వేడుకలు జరుపుకొని అనాధ ఆశ్రమంలోని విద్యార్థుల సంక్షేమం కోసం రెండు లక్షల రూపాయల చెక్కును ఆశ్రమ నిర్వాహకులకు మంత్రి సవిత అందజేశారు, అనంతరం హిందూపూర్ నుంచి పెనుకొండ బయలుదేరుగా గొల్లపల్లి, కెతగాని చెరువు ,చాలుకూరు గుడ్డం నాగేపల్లి, బ్రాహ్మణపల్లి చాలుకూరు,చాకర్లపల్లి మీదుగా సోమందపల్లి కి చేరుకోగా ప్రతి గ్రామంలోనూ ఘన స్వాగతం పలికి కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకురాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పెనుకొండ నుంచి భారీ ర్యాలీతో పెనుకొండ పార్టీ కార్యాలయంకు చేరగా వేలాదిమంది కూటమి నాయకులు కార్యకర్తలు తన అభిమాన నాయకురాలు మంత్రి సవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు ,టీడీపీ జనసేన, బీజేపీ, పార్టీ నాయకులు వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నిరంతరం అసాంఘిక కార్యకలాపాలపై... డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా..

**జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న**

**పుట్టపర్తి క్రైమ్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలు ,జూదం బహిరంగ ప్రదేశాల్లో మద్యం వండి వాటిని అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పోలీసులు




నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. నిర్మానుష్యమైన ప్రదేశాలు, అటవీ ప్రాంతంలో , జూదం, ఆడే వారు, బహిరంగ ప్రదేశాలలో మద్యం, గంజాయి సేవించి వారి పై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది.జిల్లా ఎస్పి శ్రీమతి వి.రత్న ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు , అడవి ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టి జల్లెడ పడుతున్నారు .పేకాట ఆడటం బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడిన వారు పట్టుబడినట్లయితే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి శ్రీమతి వి రత్న హెచ్చరించారు.

# హోరెత్తించిన సంక్రాంతి సంబరాలు

**పాతికేళ్ల తరువాత అంబరాన్ని అంటిన సంబరాలు**

**కోడిపందేలు, సినీ రికార్డింగ్ డాన్సులు కోట్లలో పేకాట, జూదం..రాయలసీమ నుంచి తరలివచ్చిన జన సందోహం**

**మహిళలు సైతం కోడిపందేలు, పేకాటకూ సై..!... గ్రామాలన్న సందడి వాతావరణం**

**బరులు ప్రారంభించిన శాసన సభ్యులు...సంబంరాల్లో మునిగి తేలిన సీఎం, లోకేష్ , కుటుంబ సభ్యులు**

**ఏపీ నెట్వర్క్ ఇంచార్జ్ జనవరి 15సూర్య న్యూస్ :** ఏపీలో సంక్రాంతి సంబంరాలు అంబరాన్ని తాకాయి.పాతిక సంవత్సరాల తరువాత ఇంత పెద్ద ఎత్తున జరిగాయని పెద్దలు చెబుతున్నారు. చిన్నా, పెద్దా అనే వ్యత్యాసం లేకుండా మహిళలు సైతం ఈ సంబరాల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ రీతిలో కొందరు వీటిని నిర్వహిస్తే మరి కొందరు కోడి పందేలు, పేకాట, జూదం,సినీ రికార్డింగ్ డ్యాన్సులు వంటి కార్యక్రమాల్లో మునిగి తేలారు. ఏపీ ప్రభుత్వం కూడా ఫెద్ద ఈవెంట్ లా భావించింది. ఎక్కడా ఎటువంటి ఆటంకాలు, నిబంధనలు విధించలేదు. అయితే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించింది. సాంప్రదాయ రీతిలో గంగిరెద్దులు, మేళ తాళాలు, లోగిళ్లలో ముగ్గులు, గొబ్బెమ్మలు, ముగ్గులు వంటివి జరిగాయి. అయితే ఈ సంవత్సరం ఈ సాంప్రదాయాలతో పాటు ఎంటర్ టైన్ మెంట్ కార్యక్రమాలు జోరందుకున్నాయి. మూడు రోజుల పాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలోనూ కోడిపందేలు, జూదం, రికార్డింగ్ డ్యాన్స్ లు అనుకోని విధంగా జరిగాయి. ఇక ఉత్తరాంధ్ర జిల్లాలు, రాయలసీమ జిల్లాల్లో కోడిపందేలు సాధారణం కంటే ఎక్కువగానే జరిగాయి.

**అనూహ్యంగా అతిథులు...** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు అతిథులు అనుకోని సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి సంవత్సరం సాధారణ స్థాయి అంటే వేలల్లో మాత్రమే అతిథులు వచ్చే వారు. ఈ సారి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న వారు చాలా మంది వారితో పాటు వారి స్నేహితులు, సన్నిహితులను తీసుకొచ్చారు. వీరి కోసం వారం రోజులు ముందు నుంచే కొన్ని ఇళ్లు ఖాళీ చేసి ఉంచారు. ఈ సారి హొటళ్లు పూర్తిగా నిండాయి. అవే కాకుండా ప్రత్యేకించి అతిథుల కోసం విడిది ఇళ్లు ఏర్పాటు చేయించడం ఇది మొదటి సారని పలువురు స్థానికులు చెప్పారు. చాలా మంది ఎప్పుడూ అనుభవించని ఆనందాన్ని ఈ సంక్రాంతి సంబరాల్లో అనుభవించారు. సంక్రాంతి అనగానే కోడి పందేలు వేయడం, పోలీసులు



రావడం, పందేలు వేసే వారిని, పై పందేలు కాసే వారిని తరిమి పట్టుకోవడం ఇప్పటి వరకు చూశాము. కొన్ని సార్లు పోలీసులు తరిమితే చెరువులోకి దూకి చనిపోయిన వారు కూడా ఉన్నారు. ఈ సారి పోలీసులు కోడి పందేల బరుల వద్ద ఎవ్వరూ కనిపించలేదు. స్థానిక మహిళలతో పాటు ఇళ్లకు వచ్చిన బంధువుల మహిళలు కూడా కోడి పందేలు చూసేందుకు ముందు కొచ్చారు. కొందరు విదేశాల్లో ఉండే ఎన్ఆర్ఐలు, వారితో పాటు విదేశీయులు పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చారు. వారు ఈ కోడి పందేల సరదాలు చూసి పట్టలేని ఆనందం వ్యక్తం చేశారు. చాలా సార్లు టీవీల్లో చూస్తుంటాం. ప్రత్యక్షంగా బరులకు దగ్గరగా కూర్చుని కోడి పందేలు చూడటం ఇదే మొదటి సారని ఎన్ఆర్ఐలు చెబుతూ సంభ్రమాశ్చర్యాలు వ్యక్తం చేశారు. కోడి పందేలు వేయడం అంటే చట్ట విరుద్ధమని ఇన్నేళ్ల కాలంలో ఎవ్వరు" కోడి పందేలు బహిరంగంగా వేయటం లేదు. అయితే ఈ సంవత్సరం తెలుగుదేశం, జనసేన ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కోడి పందెపు పుంజులు చంకలో పెట్టుకుని వందేలు ప్రారంభించారు. ప్రధానంగా దెందులూరు నియోజకవరంలోని దుగ్గిరాల వద్ద జాతీయ రహదారి పక్కన సుమారు కోటి రూపాయలతో కోడి పందేల బరిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏర్పాటు చేయించారు. అక్కడ ఆయనే కోడి పందేలు ప్రారంభించారు. సమీపంలో కోడి పందేలకు వచ్చే వారికి ప్రత్యేకించి రెస్ట్ రూములు కూడా ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. ఉండి నియోజకవర్గంలోని పెద్దమీరం గ్రామం వద్ద శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు కోడి పందేల బరులు ఏర్పాటు చేయించారు. ఆకివీడులో కూడా రఘురామ్మ కోడి పందేల బరిని ఏర్పాటు చేయించారు. ఇవే కాకుండా ఇంకా పలు చోట్ల రఘురామ అనుచరులు కోడి పందేల బరులను ఏర్పాటు చేయించారు. రఘురామ దగ్గరుండి కోడి పందేలు ప్రారంభించారు.

**వీర మహిళలు ప్రత్యేక బరులు..** ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన పార్టీకి చెందిన వీర మహిళలు ప్రత్యేకించి కోడి పందేల బరుల నిర్వాహకులుగా మారారు. నీరు బరులు ఏర్పాటు చేస్తే మగవారు నిర్వహణ బాధ్యతలు చూశారు. భీమవరం పట్టణానికి సమీపంలోని తాడేరు గ్రామంలో జనసేన పార్టీకి చెందిన వీరమహిళలు ప్రత్యేకించి కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. వీరే కాకుండా ఈ సారి తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి ఎవరికి వారు కోడి వందేల బరులు గీయించారు. చాలా మంది మహిళలు కోడి పెందోళ్లో యాక్టివ్ గా పాల్గొన్నారు. మూడు రోజులుగా జరిగిన ఈ సంబంరాల్లో ఇంత వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోక పోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

## గుర్తుతెలియని వ్యక్తులు మాజీ సీఎం జగన్ ఫ్లెక్సీని చింపారని వైసిపి జడ్పిటీసి, వైస్ ఎంపీపీ, పోలీసులకు ఫిర్యాదు






**సోమందేపల్లి జనవరి 15 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీని చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి బుధవారం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మంత్రి సవిత జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం కొంత మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సర్కిల్ లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారని తెలిపారు. అందులో భాగంగా వైఎస్సార్ విగ్రహం కాంపౌండ్ లో ఉన్న వైఎస్ జగన్ ఫ్లెక్సీ ను దౌర్జన్యం గా తొలగించారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సమీపంలో ఉన్న సి.సి కెమెరాలు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐ మురళి కు ఫిర్యాదు పత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డీసీ అశోక్, వైసిపి వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు కడపల్లి కళ్యాణ్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా అనాధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి సవితమ్మ

**చిన్నారుల సంక్షేమం కోసం రూ.2,00,116 ల చెక్కును అందించిన మంత్రి సవిత..**

**హిందూపురం :** హిందూపురంలోని శ్రీ సత్యసాయి సేవా సదన్ అనాధాశ్రమంలోని విద్యార్థులు మధ్య రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు నిరాడంబ రంగా జరుపుకున్నారు. అనం తరం విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటుచేసి ,యూని ఫామ్ అంద చేశారు. ఈ సందర్భంగా. ఆమె మాట్లాడు తూ మీకు అన్నివిధాలుగా అండగా ఉంటానని కష్టపడి బాగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలియ చేశారు. సవితమ్మ గారు. సత్యసాయి బాబా చూపించిన ఆధ్యాత్మిక, సేవా మార్గం మనందరికీ ఆచరణీయం.ప్రతి ఏటా నా జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రానికి - రాష్ట్ర ప్రజలకు సత్యసాయిబాబా యొక్క ఆశీస్సులు ఉండాలని అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అల్పాహారం తీసుకున్నారు. ఆశ్రమ అభివృద్ధికై నిర్వాహకులకు రూ. 2,00,116 లు చెక్కును అందజేసారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరంగం..!

**విచక్షణారహితంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన క్షతగాత్రుడు**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరుపై స్థానికులు ఫైర్**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి15 సూర్య న్యూస్ :** సంక్రాంతి సంబరాలు ముసుగులో జగ్గయ్యపేట నియోజకవర్గంలో యదేచ్ఛగా కోడిపందాలు కాసినో పేకాట జూదం గుండ్రాటి లోనాబయట కాయ్ రాజా కాయ్ తదితర చట్ట విరుద్ధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించారు. కోడి పందాలు నిర్వహించే బరుల దగ్గర అక్కడక్కడ గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు సమాచారం పోలీసులకు ఇచ్చినప్పటికీ స్పందించక పోవడం ఆశ్చర్యానికి లోన య్యారు.కోడి పందాలు నిర్వాహకులు ఇచ్చిన మామూ ళ్లతో పోలీసులు అటువైపు కూడా కన్నెత్తి చూసిన దాఖలాలు లేనట్లు పలువురు ఆరోపి స్తున్నారు. నియోజక వర్గంలో నిర్వహించిన అన్ని అసాంఘిక కార్యకలాపాలకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ లూపాయికారక ఒప్పందాలు కుదుర్చుకుని అనధికారకంగా అనుమతులు ఇచ్చినట్లు వినికిడి. షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్ లో నిర్వహించిన కోడిపందాల దగ్గర మంగళవారం కొంత తోపులాట జరిగింది. ఆ గొడవను మనసులో పెట్టుకొని ఇరు వర్గాల వారు బుధవారం గొడవకు దిగారు. సమాచారం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ హడావుడిగా వచ్చి గొడవకు సంబంధంలేని వ్యక్తి పై విచక్షణారహితంగా కొట్టడంతో ఆ వ్యక్తికి బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో వెళ్లిపోవడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించినట్లు స్థానికులు తెలిపారు. న్యూస్ కవరేజ్ కోసం వచ్చిన మీడియాపై కూడా సర్కిల్ ఇన్స్పెక్టర్ అసభ్యకరంగా ప్రవర్తించారని కొందరు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరుపట్ల స్థానికులు ఆందోళన చేయటంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది.ఈ విధంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరంగం సృష్టించారు అని ఆయన తీరుపట్ల స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.





# డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే

**నంద్యాల జనవరి 15సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ అది రాజు సింగ్ ఆదేశాల మేరకు డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు.మండలంలోని అభీపురం, తిమ్మాపు రం, గాజులపల్లె, బసాపురం తదితర గ్రామాల ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించామన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా గ్రామాల్లో మరియు పరిసర ప్రాంతాల్లో పేకాట, కోడి పందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తదితర వాటితో పాటు అసాంఘిక కార్యకలాపాలు నిరోధించడానికి ఏరియల్ సర్వే ద్వారా నిఘా ముమ్మరం చేశామన్నారు. ఒక ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు చేపట్టామని ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.



